VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | ఆదివారం 09-07-2023 | సంపుటి : 04 | సంచిక : 270 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## మున్సిపల్ వైస్ చైర్మన్ సిసి రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8 విభారె న్యూస్:- ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ శనివారం పరిశీలించారు. నాణ్యతతో సీసీ రోడ్డు పనులు చేయాలని కాంట్రాక్టర్ను, అధికారులను ఆదేశించారు. కాలనీవాసుల దశాబ్దాల కళ శాసనసభ్యులు గంగుల నాని, మాజి శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి ల సహకారంతో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ ప్రోత్బలంతో సిసి రోడ్డు అవుతుండడంతో సంబంధిత కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మహానేత డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8 విభారె న్యూస్:- దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడని శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, మాజీ శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి లు అన్నారు. శనివారం స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రహదారుల కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడని, పేద ప్రజలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆరోగ్యశ్రీ, 108 లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, వైకాపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహ రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ నజీర్, బద్రి భాస్కర్ రెడ్డి, దాల్ మిల్ గఫూర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 8 విభారె న్యూస్:- ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలను రుద్రవరం మండలం నరసాపురం గ్రామంలో నిర్వహించారు..వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసాపురం వైఎస్ఆర్ యువ నాయకులు సునీల్, కిరణ్, కేకు కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడని, పేద ప్రజలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆరోగ్యశ్రీ, 108 లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాచంరెడ్డి పుల్లారెడ్డి,ఎ. లింగందిన్నె హరి,కానాల రమణ, కానాల మహేష్, అభిమానులు పాల్గొన్నారు..



# చంద్రబాబు గజ దొంగల ముఠా మొసలి కన్నీరు: సీఎం జగన్





అనంతపురం జిల్లా: దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుల ఖాతాల్లో పంట బీమా పరిహారం జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.శనివారం ఆయన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వైఎస్సార్ రైతు దినోత్సవంలో పాల్గొన్నారు. 2022-ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులకు లబ్ధి కలిగిస్తూ బీమా పరిహారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బహిరంగసభలో సీఎం మాట్లాడుతూ, బీమా పరిహారం రూ.1,117 కోట్లు పంపిణీకి శ్రీకారం చుట్టామని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 10.2 లక్షల మంది రైతులకులబ్ధి చేకూరనుందని తెలిపారు."ఐదేళ్లలో చంద్రబాబు బీమా పరిహారంగా రైతులకు చెల్లించింది కేవలం రూ.3,411 కోట్లు. మేము అధికారంలోకి వచ్చాక రైతులకు చెల్లించింది రూ. 7,802 కోట్లు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకుండా ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టాం. ప్రతి ఏటా మూడు విడతల్లో వైఎస్సార్ రైతు భరోసా అందిస్తున్నాం. నాలుగేళ్లలో కోటిన్నర రైతులకు రూ.30 వేల 985 కోట్లు రైతు భరోసా ఇచ్చాం. గ్రామస్థాయిలోనే ఆర్బీకేలు తీసుకొచ్చి రైతులకు సేవలు అందిస్తున్నాం" అని సీఎం జగన్ పేర్కొన్నారు."ఐదేళ్లలో చంద్రబాబు.. రైతులకు అరకొరగా బీమా డబ్బులు చెల్లించారు. చంద్రబాబు గజ దొంగల ముఠా మొసలి



కన్నీరు కారుస్తోంది. కరువు వచ్చినా చంద్రబాబు ప్రభుత్వంలో పరిహారం ఇవ్వలేదు. చంద్రబాబు కరువును పారద్రోలాడని ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 నిసిగ్గుగా అసత్యాలు రాశాయి" అని సీఎం దుయ్యబట్టారు. విత్తనం మొదలు పంట అమ్మకం? వరుకు ఆర్బీకే రూపంలో రైతుకు తోడుగా ఉంటున్నామని సీఎం తెలిపారు."ఏ సీజన్‌లో పంటనష్టం జరిగినా ఆ సీజన్ ముగియక ముందే పరిహారం అందిస్తున్నాం. సున్నా వడ్డీకి రైతులకు రుణాలు అందిస్తున్నాం. సున్నా వడ్డీ రుణాల్లో ఏపీ అగ్రగామిగా ఉంది. పంటలకు గిట్టుబాటు ధర కోసం రూ. 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. ధాన్యం కొనుగోళ్ల కోసం నాలుగేళ్లలో రూ.58,767 కోట్లు ఖర్చు చేశాం. ఇతర పంటల కొనుగోళ్ల కోసం మరో రూ.7,633 కోట్లు ఖర్చు చేశాం. రైతులకు పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం'' అని సీఎం పేర్కొన్నారు."రైతులకు ఎప్పటికీ ఉచిత విద్యుత్ ఇచ్చేలా విద్యుత్ కొనుగోలు ఒప్పందం? చేసుకున్నాం. చుక్కల భూములకు సంపూర్ణ భూహక్కు కల్పించాం. పశువుల కోసం 340 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశాం. పాడి రైతులకు ఆదాయం వచ్చేలా అమూల్‌ను తీసుకొచ్చాం" అని సీఎం తెలిపారు."మనకు పాడిపంటలు ఉండే పాలన కావాలా? లేక నక్కలు, తోడేలు ఉండే పాలన కావాలా?. రైతు రాజ్యం కావాలా? రైతులను మోసం చేసే పాలన కావాలా?. రైతుకు తోడుగా ఆర్బీకే వ్యవస్థ కావాలా? దళారీ వ్యవస్థ కావాలా?. పేదల ప్రభుత్వం కావాలా? పెత్తందారుల ప్రభుత్వం కావాలా?. ఏ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి. గతంలో పేదలను చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదు. చంద్రబాబు పాలనలో డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్లింది. రాబోయే రోజుల్లో ఇంకా మోసం చేసే ప్రయత్నం చేస్తారు. నైతికత లేని వ్యక్తిని చంద్రబాబు అంటారు. వీళ్లలా నాకు అబద్ధాలు చెప్పడం రాదు" అని సీఎం చెప్పారు.

## కేసీఆర్‌ది అత్యంత అవినీతి ప్రభుత్వం: మోదీ

### వరంగల్ సభలో ప్రధాని మోదీ
### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వరంగల్: దేశాభివృద్ధిలో తెలుగువారి ప్రతిభ కీలకంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.దేశానికి ఇది స్వర్ణ యుగమని చెప్పారు. వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్పసభ వేదికగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. హనుమకొండలో రూ.6,109 కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. రూ.521 కోట్లతో రైలు వ్యాగన్ల కర్మాగార నిర్మాణానికి, రూ.2,147 కోట్లతో జగిత్యాల-కరీంనగర్-వరంగల్ జాతీయరహదారి పనులకు, రూ.3,441 కోట్లతో మంచిర్యాల-వరంగల్ జాతీయరహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని తెలంగాణ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు." తెలంగాణ ఏర్పడి 9 ఏళ్లు పూర్తయింది. దేశాభివృద్ధిలో తెలంగాణది కీలక పాత్ర. అభివృద్ధిలోనూ తెలంగాణది ప్రధాన భూమిక. రూ.6వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించుకుంటున్నాం. దేశాభివృద్ధి కోసం శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నాం. అనేక కారిడార్లను పూర్తి చేసుకుంటున్నాం. హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇండస్ట్రియల్-ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో ముఖ్య చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలున్నాయి. కరీంనగర్ గ్రానైట్ పరిశ్రమకు కేంద్రం సహకారం అందిస్తుంది. రైల్వే ఉత్పత్తుల విషయంలో రికార్డులు సృష్టిస్తున్నాం. తెలంగాణలో రైల్వే రహదారుల కనెక్టివిటీ పెంచుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం పార్టీ నేతలు మాట్లాడారు. ఆ తర్వాత మరోసారి మోదీ ప్రసంగించారు. భద్రకాళి, సమ్మక్క, సారలమ్మ, రుద్రమదేవీలను ప్రధాని స్మరించుకున్నారు. సమ్మక్క-సారలమ్మ పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. రాణి రుద్రమ పరాక్రమానికి చిరునామా అయిన వరంగల్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు.

## వైఎస్సార్‌కు నివాళులర్పించిన వైఎస్ విజయమ్మ, షర్మిల



వైఎస్సార్ జిల్లా: దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను ఇడుపులపాయలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ విజయమ్మ, షర్మిల నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, బంధువులు, అభిమానులు పాల్గొన్నారు.పులివెందులలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీ అవినాష్‌రెడ్డి పూలమాల వేసి నివాళర్పించారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కళ్యాణదుర్గంలో అనంతపురం జిల్లా నిర్వహించే వైఎస్సార్ రైతు దినోత్సవంలో సీఎం జగన్ పాల్గొననున్నారు. 2022 ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు పంటల భీమా పరిహారాన్ని అందించనున్నారు. ఏపీ మోడల్ స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకుని డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ను ప్రారంభిస్తారు.అనంతపురం జిల్లాలోకార్యక్రమం అనంతరం వైఎస్సార్ జిల్లా పర్యటనకు సీఎం జగన్ బయలుదేరనున్నారు. మధ్యాహ్నం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుని మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పిస్తారు. నేటి నుంచి 10వ తేదీ వరకు ఆ జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## అన్నీ దోచేశారు.. విశాఖలో ఇంకేంమిగిలింది?

### వైకాపా ప్రభుత్వంపై గంటా ఆగ్రహం

విశాఖపట్నం: రుషికొండ బీచ్‌కు జగన్ ప్రభుత్వం ఎంట్రీ టికెట్లు పెట్టడంపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ట్విటర్ వేదికగా వైకాపా అరాచకాలపై ధ్వజమెత్తారు."వైజాగ్‌లో తాకట్టు పెట్టాలనుకున్నవన్నీ పెట్టేశారు.. అమ్మాలనుకున్నవన్నీ అమ్మేశారు.. కూల్చాలనుకున్నవన్నీ కూల్చేశారు.. వేయాలనుకున్న పన్నులన్నీ వేసేశారు. ఇప్పుడేమో బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజులు, ఎంట్రీ ఫీజులు" అని గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు."విశాఖ అంటే అందమైన బీచ్‌లు గుర్తొస్తాయి. సముద్రతీరంలో కాసేపు సేదదీరితే ఒత్తిడి తగ్గుతుందని విశాఖ వాసులు సాయంత్రం అలా బీచ్‌కు వెళ్తుంటారు. ఇకపై 'బ్లూ' ఫాగ్‌గా గుర్తింపు ఉన్న రుషికొండ బీచ్‌కు వెళ్లాలంటే 20 రూపాయలు ఎంట్రీ ఫీజు పెట్టడంతో ప్రకృతి ప్రేమికుల నుంచి తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజు కింద ద్విచక్రవాహనాలకు రూ.10, కార్లకు రూ.30, బస్సులకు రూ.50 వసూలు చేస్తున్నారు. ఇప్పుడేమో బీచ్‌లోకి వెళ్లాలంటే ఎంట్రీ ఫీజు. తీరం అందాలు ఆస్వాదించడానికి ప్రభుత్వమే అధునాతన హంగులతో బీచ్‌లను అభివృద్ధి చేసి పర్యాటకులను, నగరవాసులను ఆకట్టుకోవాల్సింది పోయి.. ఎంట్రీ ఫీజులు పెట్టి పర్యాటకుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం ఎంట్రీ టికెట్లపై వెంటనే పునరాలోచన చేయాలి" అని గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో రోజుకో ఘోరం

### ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం కనిపిస్తోంది
### టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శలు

అమరావతి,జూలై8 :రాష్ట్రంలో రోజుకో ఘోరం... ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం కనిపిస్తోందని ప్రభుత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. రోడ్డడిగిన కానిస్టేబుల్ సస్పెన్షన్, పెన్షన్ అడిగిన మహిళపై కేసు, వస్త్ర వ్యాపారులపై వైసీపీ రౌడీల దాడి ఘటనలను ఖండిస్తూ చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. బకాయిలు చెల్లించాలని కోరినందుకు ధర్మవరానికి చెందిన చేనేత వర్గ వస్త్ర వ్యాపారులపై విజయవాడలో వైసీపీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారు... బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందారు. రోడ్డు వేయమని ఉపముఖ్యమంత్రిని అడిగిన పాపానికి చిత్తూరు జిల్లాలో దళిత వర్గానికి చెందిన కానిస్టేబుల్‌పై కేసు పెట్టారు..... సస్పెండ్ చేశారు.

# సంపాదకీయం

ఆదివారం 09-07-2023

## విదేశీ విద్య మరింత భారం !

పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది.బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా ఆరంగా మారుతోంది. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించేలా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడంతో పాటు, ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగు తున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు బుగ్గి అవుతున్నాయి. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. దేశాన్ని 2025 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుస్తానని ప్రధాని మోడీ ప్రకటించారు.. కానీ దేశం ఇంకా మూడు ట్రిలియన్ డాలర్ల మార్కే దాటలేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు.ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థు లకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 83 రూపాయలకు చేరువ కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసిని మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికితోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. మరోవైపు అసమర్థ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా మారుతోంది. ధరలు కొండెక్కాయి. టోకు ద్రవ్యోల్బణం మూడు దశాబ్దాల గరిష్ఠానికి చేరింది. వృద్ధి సంగతి అటుంచితే, అన్ని లోట్లు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు పూడ్చలేనంత గా పెరిగిపోయింది. డాలర్ విలువ ప్రధానంగా విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించా లనుకునే వారికిగుదిబండగా మారింది. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు. ఈ క్రమంలో విదేశీ చదువుకు వెళ్లే విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పథకాలు రచించాలి. ఇక్కడ ఎలాగూ ఉద్యోగాలు, ఉపాధి దక్కడం లేదు..కనీసం విదేశాలకు వెళ్లే వారికి అయినా తోడ్పడితే అది దేశానికి మంచిది. దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో వడ్డీలు ఇవ్వాలి. అవికూడా నామమాత్రపు వడ్డీగా ఉండాలి. వడ్డీ లేకుండా ఇస్తే మరీ మంచిది. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మంచిది. వారు విదేవాలకు వెళ్లి చదువుకుని స్వశక్తితోల నిలబడగలిగితే అది దేశానికి మేలుచేసేది కాగలదు. ఈ రకమైన ఆలోచనలతో విద్యావిధానంలో మార్పులకు శ్రీకారం చుట్టాలి. బ్యాంకుల తీరు కూడా మారాల్సి ఉంది.

# మత్స్య సంపద పెంపునకు ప్రణాళిక

### భారీగా చేప పిల్లల పంపిణీ లక్ష్యం
### రొయ్యల పెంపకంపైనా దృష్టి
### చెరువ్యలు, కుంటల్లో సరిపడా నీటి నిల్వలు కరువ్య
### వర్షాలు అనుకూలిస్తే చేప పిల్లల పంపిణీ

ఆదిలాబాద్,జూలై 8 : రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఏటా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోంది. ఈ ఏడాది కూడా చేప పిల్లలను పంపిణీ చేసేందుకు మత్స్యశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 68 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 284 చెరువులలో 129.23 లక్షల చేప పిల్లల పంపిణీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో మత్స్యశాఖ పరిధిలో 62 చెరువులు, గ్రామ పంచాయతీ పరిధిలో 220, మరో రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. చెరువులు, కుంటల్లో 35-40మి.మీ. సైజు రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో 80-100 మి.మీ. సైజు చేప పిల్లలను వదలనున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు రిజర్వాయర్లలో రొయ్య పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 68 సొసైటీల పరిధిలో 4230 మంది మత్స్యకార్మికులున్నారు. పెంచిన చేపలను మార్కెట్‌కు తరలించి విక్రయించేందుకు కార్మికులకు వాహనాలు, వలలను సబ్సిడీపై ప్రభుత్వమే అందించి అండగా నిలుస్తోంది. ఈ ఏడాది కూడా చేప పిల్లలను వదిలేందుకు అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. ఈ సారి లక్ష్యాన్ని తగ్గించిన వర్షాలు సంవృద్ధిగా కురిస్తే మరిన్ని చెరువులు, కుంటలలో చేప పిల్లలను పెంచాలని భావిస్తున్నారు. గతంలోనే శాటిలైట్ ద్వారా ప్రత్యేక సర్వేను చేపట్టిన అధికారులు జిల్లాలో నీటి నిల్వలను గుర్తించారు. ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన 30 చెక్‌డ్యాంలలో కూడా చేప పిల్లలను వదిలేందుకు సిద్ధమవుతున్నారు. స్థానికంగా మంచి డిమాండ్ ఉన్న కట్ల, రోకు, బొచ్చ, బంగారు తీగ లాంటి చేప పిల్లలను సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో చేపల మార్కెట్‌ను నిర్మించేందుకు స్థలాలను గుర్తిస్తున్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న రిజర్వాయర్, ప్రాజెక్టులలో రొయ్యల పెంపకం పై అధికారులు ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు, చిక్‌మాన్ ప్రాజెక్టులలో చేప పిల్లల పెంపకంతో పాటుయ్యల పెంపకంపై దృష్టి సారించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో ఏడాదంతా సరిపడా నీటి నిల్వలు ఉండే అవకాశం ఉండడంతో రోయ్యల పెంపకానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే మార్కెట్‌లో రొయ్యలకు మంచి డిమాండ్ కూడా ఉండడమే వీటి పెంపకానికి ఆసక్తి చూపుతున్నారు. కేజీ రొయ్యలు రూ.400 నుంచి రూ.600ల వరకు డిమాండ్ పలుకుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రొయ్యల పెంపకంతో మత్స్య కార్మికులకు 3 కాలాల పాటు ఉపాధి దొరకడంతో పాటు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందంటున్నారు. కానీ చేపలు పెంచే రిజర్వాయర్ ప్రాజెక్టుల్లో రొయ్యలను పెంచితే సరైన దిగుబడులు రావని మత్స్యకార్మికులు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా రొయ్యల పెంపకానికి ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఈ యేడు జిల్లాలో సాధారణ వర్షపాతమే కనిపిస్తుంది. వానాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచి పోయిన అంతంత మాత్రంగానే వర్షపాతం నమోదైంది. దీంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి స్వల్పంగానే వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో చేప పిల్లలను వదలడం సాధ్యపడదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన స్థాయిలో చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు కనిపించడం లేదు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురవక పోవడంతో ఆశించిన స్థాయిలో వరద నీరు రావడం లేదు. భారీ వర్షాలు కురుస్తే కానీ ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఈ ఏడు ఇప్పటి వరకు మోస్తారు స్థాయిలోనే వర్షాలు కురుస్తున్న భారీ వర్షాల జాడ కనిపించడం లేదు. వర్షాలు అనుకూలిస్తే ఆగస్టు మొదటి వారం నుంచి ఉచిత చేప పిల్లల పంపిణీని చేపట్టే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

### రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ?
### ఫలించని దిద్దుబాటు చర్యలు

ముంబయి,జూలై8 : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్‌తో పోల్చితే 83కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యథేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి 83 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ 40 బిలియన్ డాలర్లు ఖర్చుచేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగిపోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. రూపాయి మారకం అమెరాకి డాలర్‌తో పోలిస్తే 83కి చేరుకుంది. వీటికితోడు హఠాత్తుగా చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారంపై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలుతుందని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

# డిగ్రీల కోసం విద్యార్థుల పరుగు

### భారతీయ విద్యావిధానంపై అధ్యయనం కరవ్య
### మెకాలే చదువులకు దూరంగా ఉండాల్సిందే

న్యూఢిల్లీ,జూలై8 : దేశ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను వేగం చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. గతేడాది యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి), బెనారస్ హిందూ యూనివర్సిటీతో కలిసి కేంద్ర విద్యాశాఖ మూడు రోజుల పాటు ఈ సదస్సును నిర్వహించింది. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు.

# ఏ మొఖం పెట్టుకొని రాలేదో కెసిఆర్ చెప్పాలి

### ఇక్కడికి వస్తే అభివృద్ధి పనులు కనిపించేవి
### హన్మకొండ సభలో కెసిఆర్ లక్ష్యంగా బండి విమర్శలు



హనుమకొండ,జూలై8 : మోదీని ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వచ్చాడని విమర్శించే వారికి ఇక్కడికి వస్తే అభివృద్ధి పనులు కనపడేవని బిజెపి పూర్వ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఇక్కడ రహదారుల నిర్మాణికి చేస్తున్న పనులు కనిపించేవన్నారు. ఏ మొహం పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తారని చాలా మంది ప్రశ్నించారని అయితే ఆరువేల కోట్లు అభివృద్ధి పనులు శంకుస్థాపనకు వచ్చారని ఎంపీ బండి సంజయ్ అన్నారు . కేంద్రం చేపట్టే వివిధ ప్రాజెక్టుల వివరాలు చెబుతూ వాటిని ఇచ్చిన మొహం పెట్టుకొని మోదీ ఈ వరంగల్ వచ్చారని అన్నారు. మరి కేసీఆర్ ఎందుకు రాలేదని బండియ సంజయ్ ప్రశ్నించారు. ఏం చెప్పుకోవాలో మొహం చెల్లకే కేసీఆర్ ప్రధాని మోదీ టూర్‌ను బహిష్కరించారని ఆరోపించారు. హన్మకొండలో జరిగిన మీటింగ్‌లో ఎంపీ బండి సంజయ్ భావోద్వేగంతో ప్రసగించారు. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేసే ముఖం పెట్టుకుని మోడీ వచ్చాడన్నారు. అయితే కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని రాలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. జై మోదీ నినాదాలు చేసినప్పుడు సభికులు, నేతలు నిలబడ్డారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో రామరాజ్యం స్థాపిస్తామన్నారు. తనకు భారతీయ జనతాపార్టీ చాలా అవకాశాలు ఇచ్చిందని మోదీ లాంటి వ్యక్తి కంట్లో పడితే చాలు అనుకునే తనకు ఆయన పక్కనే కూర్చొనే అదృష్టం వచ్చిందన్నారు. తన భుజాన్ని తట్టి ప్రోత్సహించడం కంటే గొప్ప గుర్తింపు ఇంకా ఏం కావాలని సంజయ్ అన్నారు. సంజయ్... అనిపిలిపించు కోవాలని చాలా ఏళ్లుగా అనుకునేవాడినని అది నెరవేరిందని ఆ అవకాశం కల్పించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. తనను ఎంపీగా గెలిపించిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇకపై కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ విజయం కోసం కృషి చేద్దామని సభా వేదికగా సంజయ్ పిలుపునిచ్చారు. ప్రపంచమే బాస్‌గా గుర్తించిన ప్రధానమంత్రి మోదీ తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడల్లా కేసీఆర్‌కు ఏదో సమస్య వస్తుందన్నారు. ఓసారి జ్వరమని... ఇంకోసారి కరోనా అని సాకులతో పర్యటనకు డుమ్మా కొడుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తి చెవుల్లో రక్తం వచ్చేలా జై మోదీ నినాదం చేయాలని సంజయ్ కోరారు. అక్కడి వారంతా నిలబడి ఒక్కసారిగా జై మోదీ నినాదాలు చేశారు. బండి సంజయ్ ప్రసంగం ముగించిన తర్వాత మోదీ చప్పట్లు కొట్టడం విశేషం. వరంగల్‌లో ప్రధాని మోదీ పర్యటించారు.. బీజేపీ విజయసంకల్ప సభలో మోదీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ తమిళిసై, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, గడ్కరీ తదితర నేతలు పాల్గొన్నారు. ఇక బండి సంజయ్ ప్రసంగిం చేందుకు లేని నిలబడగానే ఈలలు, కేరింతలతో సభ మార్మోగింది. ప్రసంగం ముగిశాక మోదీ సైతం చప్పట్లు కొట్టడం ఆసక్తికరంగా మారింది. జై శ్రీరామ్ అంటూ బండి సంజయ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. తెలంగాణలో కేసీఆర్ పాలనను కూల్చి బీజేపీ పాలన రావాలంటే కేంద్రం సహకారం అవసరమని సభలో ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల విజ్ఞప్తి చేశారు. కల్వకుంట్ల కుటుంబ పాలన నుంచి ప్రజలకు కూడ విముక్తి కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితుల్లో కొందరు పనిగట్టుకొని బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ విషప్రచారం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రమే లోపాయికారి ఒప్పందంతో రాజకీయం చేస్తున్నాయన్నారు ఈటల. మూడేళ్లుగా వీళ్లు అదే బాటలో కొనసాగుతున్నారని అన్నారు. మోదీ వచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం శుభపరిణామమని అన్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు.

# ప్రారంభమైన ఎన్నికల హడావిడి

హైదరాబాద్, జూలై 8, తెలంగాణాలో ఎన్నికల హడావుడి మొదలయింది. ఇదివరకే ఢిల్లీ నుండి ఎన్నికల కమిషన్‌కు చెందిన ఉన్నత అధికారులు పలు దఫాలుగా రాష్టంలోని ఉన్నతాధికారులతో ఎన్నికల ఏర్పాటుకు సంబంధించి సమీక్షలు నిర్వహించారు. ఇక ఎలక్షన్ కమిషన్ రాష్టంలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికేషన్ ఇస్తే.. అప్పుడు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లాల్లోని అధికారులు అలర్ట్ అయ్యారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాల అధికారులు ఎన్నికల ఏర్పాటుకు సంబంధించిన పనులపై దృష్టి సారించారు. ఈ ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఒకొక్కటిగా పూర్తిచేస్తున్నారు. దీంతో జిల్లాల్లో ఎన్నికల వాతావరణం మొదలైంది. సెప్టెంబర్?లేదా అక్టోబర్ మధ్యలో ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లను వేగవంతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో అధికారులు కొత్త ఓటర్ల నమోదు, ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులు, ఈవీఎంలు, పోలింగ్?స్టేషన్ల తనిఖీలను ఇదివరకే ముమ్మరం చేశారు. బీఎల్‌వోల నియామకంతో పాటు శాఖలవారీగా ఆఫీసర్లు, ఉద్యోగులకు ఎన్నికల శిక్షణ దాదాపు పూర్తికావచ్చింది. అటు బూత్‌ల వారీగా వసతులు ఏర్పాటు ప్రక్రియ కూడా మొదలైంది. మరోవైపు కొత్త ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే ఆగస్టు 2న డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ నెల చివరికల్లా ఏర్పాట్లు పూర్తిచేసి ఎలక్షన్ ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సర్వసన్నద్ధమవుతోంది. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఓటర్ లిస్టులో మార్పు చేర్పుల కోసం చేపట్టిన హౌస్?టూ హౌస్?సర్వే జూన్?23కే పూర్తయింది. బూత్?లెవల్ ఆఫీసర్లుగా నియమించిన అంగన్వాడీలు, ఆశా వర్కర్లు పాత ఓటర్ లిస్టుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. 'ఒక ఇంట్లో ఎంత మంది ఉన్నారు? ఓటరు లిస్టులో ఉన్న వ్యక్తులు బతికే ఉన్నారా? ఇక్కడే నివాసం ఉంటున్నారా? చనిపోయారా? వీరి పేర్లను లిస్టులో నుంచి తీసేయాల్సిన అవసరం ఉందా? పేర్లు, అడ్రస్‌లో మార్పులు చేయాల్సి ఉందా? ఇళ్లల్లో 18 ఏండ్లు నిండిన యువత ఉన్నారా? వారికి ఓటు హక్కు కల్పించాలా?' అనే వివరాలను సేకరించి ఆ వివరాలను ఆన్ లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారు. చనిపోయిన వారి పేర్లను తొలగించి, పెళ్లిళ్లు చేసుకొని వెళ్లిన యువతుల వివరాలను ఆయా ఊళ్లకు బదిలీ చేస్తున్నారు. ఒకే పేరు మీద ఎంట్రీ అయిన డబుల్?ఓట్లను సరిచేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ 70 శాతం పూర్తి కాగా, ఈ నెలాఖరు నాటికి వంద శాతం కంప్లీట్ చేయనున్నారు.

ప్రాథమిక సమాచారం మేరకు ఈ సర్వే ద్వారా 10.5 లక్షల డూప్లికేట్ ఓట్లను తొలగించినట్లు సమాచారం. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా స్థాయి ఆఫీసర్లు వారంలో రెండు రోజులు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేస్తున్నారు. వీరితో పాటు బీఎల్‌వోలతో స్టేషన్ల విజిట్?చేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి వసతులు అవసరం ఉన్నాయి? కరెంటు ఉందా? లైట్లు, ఫ్యాన్లు ఉన్నాయా? మంచినీళ్లు అందుబాటులో ఉన్నాయా? టాయిలెట్స్ ఉన్నాయా? ఫర్నీచర్ ఉందా? ర్యాంప్ ఉందా? అనే వివరాలను ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలిస్తున్నారు. ఇంకా ఎలాంటి వసతులు కల్పించాలనేది నోట్ చేసుకుంటున్నారు. క్రిటికల్, హైపర్ క్రిటికల్, సెన్సిటివ్ ప్రాంతాలను మండల స్థాయి ఆఫీసర్లు విజిట్ చేసి పరిశీలిస్తున్నారు. సెన్సిటివ్ ఏరియాల్లో పోలింగ్?స్టేషన్ల లొకేషన్ మార్చాలా? రద్దీ అధికంగా ఉంటే స్టేషన్ ప్రాంతంలో అదనంగా మరో స్టేషన్? అవసరం అవుతుందా? అనే వివరాలను క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులు రికార్డు చేస్తున్నారు. కొత్త ఓటరుగా ఎన్రోల్ చేసుకోవడానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రామాల్లో కొందరు వలంటీర్లు, బీఎల్వోలు సైతం 18 ఏండ్లు నిండిన వారిని గుర్తించి, వారితో కొత్త ఓటరుగా నమోదు చేయిస్తున్నారు. ఈ ప్రక్రియ జోరుగా సాగుతుండగానే మరోవైపు కొత్త ఓటర్ల నమోదు కోసం వచ్చిన అప్లికేషన్లు, మార్పులు, చేర్పులు, డిలిషన్ వివరాలతో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆగస్టు 2న డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్‌ను పబ్లిష్ చేయనుంది. ఈ లిస్టును అన్ని గ్రామాలవారీగా పంచాయతీ ఆఫీసుల వద్ద అతికించనున్నారు. వీటి ఆధారంగా మళ్లీ అబ్జెక్షన్లు, మిస్సింగ్?నేమ్స్?తదితర వివరాలను సేకరించనున్నారు. పొలిటికల్ పార్టీలకు ఈ లిస్ట్‌ను అందజేసి, శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నారు. అనంతనం సెప్టెంబరులో తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు. ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎలక్షన్?కమిషన్?డెమాన్?స్ట్రేషన్, స్టాటిక్ ఈవీఎంలను అందుబాటులోకి తేనుంది. ఇందులో ఒక సెట్ తహసీల్దార్ ఆఫీసులో, మరొక సెట్ మొబైల్ ఈవీఎం ద్వారా గ్రామాల్లో ప్రదర్శించనున్నారు. మొబైల్?టీం వెంట సెక్టోరియల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటారు. ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈనెల 10 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆగస్టు 30 కల్లా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా టార్గెట్?పెట్టుకున్నారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో ఆఫీసర్లు రూట్ మ్యాప్ లకు సంబంధించిన షెడ్యూల్స్ తయారు చేస్తున్నారు. ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ స్థాయి ఆఫీసర్లు నిత్యం తనిఖీ చేస్తున్నారు. ఈవీఎంల భద్రత ఎలా ఉంది? అనే దానిపై ఎప్పటికప్పుడు రిపోర్ట్?తెప్పించుకుంటున్నారు. అలాగే ఎన్నికల రిటర్నింగ్?ఆఫీసర్లు నియోజకవర్గ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ఎన్ని ఈవీఎంలు అవసరం అవుతాయనే వివరాలను నోట్ చేస్తున్నారు. విలేజ్ లెవల్‌లో 12 కేటగిరీలలో ఉన్న వర్కర్లను బీఎల్వోలుగా గుర్తించేందుకు చర్యలు తీసుకోగా, అందులో తెలంగాణలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, పంచాయతీ సెక్రటరీలు, వీవోఏలను బీఎల్వోలుగా నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా 34,867 మంది ప్రస్తుతం బీఎల్వోలుగా పని చేస్తుండగా, వీరిలో అత్యధిక మంది అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలే ఉన్నారు. వీరికి మొబైల్ టెక్నాలజీపై పట్టు ఉండటం, గ్రామ స్థాయిలో అందరితో పరిచయాలు ఉండటం, గతంలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేల్లో భాగస్వామ్యం కావడంతో ఎక్కువ జిల్లాల్లో అంగన్?వాడీలు, ఆశలనే బీఎల్వోలుగా నియమించారు. ఎన్నికలకు సంబంధించిన వివరాలు గతంలో గరుడ యాప్ ద్వారా అప్?డేట్ చేసేవారు. కానీ, ఇప్పుడు బీఎల్వో యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ యాప్ ద్వారానే కొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, డెలిషన్‌కు సంబంధించిన ఫామ్స్‌ను బీఎల్వోలో అప్ లోడ్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తి : మంత్రి కొప్పుల

జగిత్యాల : బీఆర్ఎస్ అంటే తిరుగులేని రాజకీయ శక్తి అని, కాంగ్రెస్, బిజెపిలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జిల్లాలోని గొల్లపల్లి మండలం గోవిందుపల్లె గ్రామంలోని యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ యూత్ అధ్యక్షుడు కలమడుగు తిరుపతి ఆధ్వర్యంలో 50 మంది యూత్ సభ్యులు, బుగ్గారం మండలం శేకల్ల గ్రామం నుంచి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి 20 మంది కార్యకర్తలు శనివారం క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ సుపరిపాలనకు అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టి తెలంగాణను అన్ని రంగాల్లో ప్రగతిపథాన నడిపిస్తున్న కేసీఆర్ మహోన్నత నాయకుడు అని కొనియాడారు. మూడోసారి కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఉక్రెయిన్‌కు క్లస్టర్ బాంబులు.. నిర్ణయాన్ని సమర్థించుకున్న అమెరికా




వాషింగ్టన్: రష్యాతో యుద్ధంలో ఉన్న ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమెరికా సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా క్లస్టర్ బాంబులను కూడా ఉక్రెయిన్‌కు పంపాలని అమెరికా నిర్ణయించుకున్నది. ఆ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమర్థించుకున్నారు. సాధారణంగా యుద్ధాల్లో క్లస్టర్ బాంబుల వల్లే అధిక ప్రాణ నష్టం జరిగినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది. ఉక్రెయిన్ అమ్ములపొదిలో ఆయుధాలు తగ్గిపోతున్నాయని, అందుకే క్లస్టర్ బాంబులు పంపాలని నిర్ణయించుకున్నట్లు బైడెన్ చెప్పారు. అమెరికా తీసుకున్న నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు స్వాగతించారు. మానవ హక్కుల సంఘాలు, కొందరు డెమోక్రాట్లు మాత్రం ఆ నిర్ణయాన్ని తప్పుపట్టారు. నాటో దేశాలతో చర్చలు జరిపిన తర్వాతే ఉక్రెయిన్‌కు క్లస్టర్ బాంబులు పంపాలన్న నిర్ణయం తీసుకున్నట్లు బైడెన్ వెల్లడించారు. దాదాపు 120 దేశాల్లో క్లస్టర్ బాంబుల వినియోగంపై నిషేధం అమలులో ఉంది. కానీ తాజా యుద్ధంలో రష్యా, ఉక్రెయిన్ దేశాలు ఆ బాంబుల్ని వాడుతున్నాయి. క్లస్టర్ బాంబుల గురించి నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్ జేక్ సులివిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పేలని బాంబులతో మనుషులకు తీవ్ర ప్రమాదం ఉంటుందని ఆయన అన్నారు. అందు వల్లే ఆ బాంబుల గురించి తాము ఇన్నాళ్లూ నిర్ణయం తీసుకోలేకపోయినట్లు చెప్పారు. క్లస్టర్ బాంబులంటే.. చిన్న చిన్న బాంబుల్ని ఓ భారీ బాంబు ద్వారా ప్రయోగించడం. రాకెట్ లేదా మిస్సైల్ లేదా ఆర్టిల్లరీ షెల్ ద్వారా ఆ బాంబును ప్రయోగిస్తుంటారు. అయితే క్లస్టర్ బాంబు నుంచి వెలుబడిన చిన్న చిన్న బాంబులన్నీ .. చాలా సువిశాల ప్రాంతంలో పడుతాయి. ఎప్పుడైతే అవి టార్గెట్‌ను చేరుతాయో ఆ క్షణంలో ఆ బాంబులు పేలుతుంటాయి. కొన్ని సందర్భాల్లో కొన్ని బాంబులు పేలవు. వాటిని డడ్స్ అంటారు. అంటే తొలుత అవి పేలకపోయినా.. ఆ తర్వాత అవి పేలే ఛాన్సు ఉంటుంది. బురద లేదా సాఫ్ట్‌గా ఉండే నేలపై ఆ బాంబులు పడితే..అవి సాధారణంగా పేలవు. కానీ ఏ రోజైనా ఆ బాంబుల పేలే ప్రమాదం ఉంటుంది. మిలిటరీ కోణంలో ఈ బాంబులకు ప్రత్యేక స్థానం ఉంది. సైనిక బలం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో లేదా కొండలు, గుట్టల్లో వీటిని జారవిడవడం వల్ల ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## నిలిచిన అమర్‌నాథ్ యాత్ర.. పంచతర్ణిలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు!

జమ్ము: భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిచిపోయింది. జమ్ము-శ్రీనగర్ హైవే పై కొండచరియలు విరిగిపడటంతో..పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తాల్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు సమాచారం. ఈ తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలే కీలకం

**-బీసీ బందు పై కసరత్తు ప్రారంభించిన బిఆర్ఎస్ ప్రభుత్వం**
**-హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్లాన్..!**

హైదరాబాద్ జూలై 8, (న్యూస్ పల్స్ బీసీ బంధుపై బీఆర్ఎస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. బీసీల ఓట్లు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానుండటంతో వారిని ఆకట్టుకునేందుకు ప్లాన్ చేస్తుంది. రాబోయే ఎన్నికల్లో ఎన్నికల అస్త్రంగా ఉపయోగించుకోవాలని కేసీఆర్ భావిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలకు బీసీలను దూరం చేయాలంటే ఇదొకటే మార్గమని భావిస్తున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు అన్నిపార్టీలకు కీలకం కానున్నాయి. విపక్షాలు ఉనికి కోసం, అధికారంకోసం సర్వశక్తులు ఒడ్డేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. బీఆర్ఎస్ సైతం మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే గులాబీ బాస్ దూకుడు పెంచారు. పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా బీసీలను ఆకట్టుకునే ప్లాన్ చేస్తున్నారు. దళితబంధుతో బీసీలు గుర్రుగా ఉన్నారు. బీసీబంధు డిమాండ్ సైతం తెరమీదకు వచ్చింది. అయితే ముందుస్తుగా లక్షసాయాన్ని తెరమీదకు తెచ్చిన కేసీఆర్.. మొదటగా కేవలం 14 కులాలవారికే సాయమని ప్రకటించడంతో మిగతా కులాలు సైతం ఆగ్రహంతో ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను డిసైడ్ చేసేది బీసీలు కావడంతో వారికి గాలం వేసే పనిలో గులాబీ బాస్ నిమగ్నమయ్యారు. అందులో బాగంగానే బీసీబంధును తెచ్చేందుకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. లబ్దిదారుల ఎంపిక ఎలా? మార్గదర్శకాలు ఏలా ఉండాలి? అనేదానిపై సమాలోచన చేస్తున్నట్లు సమాచారం. 5 లక్షలా.. 10 లక్షలా..దళితబంధు పథకం లబ్దిదారులకు ప్రభుత్వం 10 లక్షలు అందజేస్తుంది. అయితే బీసీలు రాష్ట్ర జనాభాలో 50 శాతానికిపైగా ఉండటంతో వారికి ఆస్థాయిలో అందజేస్తే ఎంతఖర్చు చేయాల్సి ఉంటుందనేది బేరీజు వేస్తున్నట్లు సమాచారం. ఎక్కువ మందికి ఇవ్వాలంటే బీసీబంధును 10 లక్షలు కాకుండా 5లక్షలు అందజేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కేసీఆర్ చర్చిస్తున్నారు. బడ్జెట్‌లో ఎంత కేటాయించాలి.. బీసీలోని ఏయే కులాలకు కేటాయించాలనేదానిపై సైతం పలువురు నిపుణులతో చర్చించినట్లు సమాచారం. మార్గాల అన్వేషణఇప్పటికే ఒకవైపు దళితబంధును పూర్తిస్థాయిలో అమలు చేయడంలో సర్కార్ జాప్యం చేస్తుంది. ఈ తరుణంలోనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీబంధుపై కసరత్తును ప్రారంభించడంతో ఈ పథకానికి ఆదాయమార్గాల అన్వేషణపై దృష్టిసారించింది. ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడా ఉన్నాయి.. వాటిని అమ్మితే వచ్చే ఆదాయం ఎంత..? విపక్షాలకు ఎన్నికల అస్త్రం కాకుండా ఎలా విక్రయించాలనేదానిపై కేసీఆర్ మంతనాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అన్ని సవ్యంగానే జరిగితే బీసీలకు బీసీబంధు వచ్చినట్లే. కాంగ్రెస్, బీజేపీలో రెడ్డి నాయకత్వంబీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో అదే ఎన్నికలకు అస్త్రంగా కేసీఆర్ భావిస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గాలతో బీసీలకు న్యాయం జరుగదని బీఆర్ఎస్‌తోనే సాధ్యమనే అంశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లోని బీసీల పరిస్థితిపై ఆ పార్టీ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాట్ కామెంట్స్ చేశారు. ఇతర పార్టీలలో బీసీలు ఎలా గెలవగలుగుతున్నారు?.. కాంగ్రెస్ పార్టీలో ఎందుకు గెలవలేక పోతున్నారని ప్రశ్నించారు. అత్యధిక శాతం కలిగిన బీసీలకు రాజకీయ కోణంలో అవకాశాలు కల్పించాలన్నారు. బీసీలను విస్మరిస్తే.. ఏ రాజకీయ పార్టీకి అయినా మనుగడ కష్టమన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఎందుకు బీసీలకు విశ్వాసం కలిగించలేకపోతుందో.. కాంగ్రెస్ అధినాయకత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. పొన్నాల వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇదిలా ఉంటే బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఎన్నికలకు ముందు మార్చడం చర్చకు దారితీసింది. బీసీని కాదని రెడ్డికి అప్పగించడంలో ఆంతర్యమేంటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీంతో ఆ పార్టీకి సైతం బీసీలు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీసీలకు బీఆర్ఎస్ దగ్గరయ్యేందుకు ప్లాన్ చేస్తుంది. అందులో భాగంగానే బీసీ బంధుతో ఆ వర్గాలను ఆకర్షించి రాబోయే ఎన్నికల్లో లబ్ది పొందాలని కేసీఆర్ భావిస్తున్నారు.

## టీసీఎస్ఎస్ ఆధ్వర్యంలో జూలై 9న సింగపూర్‌లో బోనాలు

సింగపూర్ : సింగపూర్ లో ఏడో సారి జరుగబోయే బోనాల పండుగకు తెలంగాణ కల్చరల్ సొసైటీ (ఎఅూా)సింగపూర్ ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఎప్పటి మాదిరిగానే ఈ సారి కూడా శ్రీ అరసకేసరి శివన్ టెంపుల్ లో సింగపూర్ బోనాల పండుగ 09 జూలై న జరుగనున్నది. భాగ్యనగరంలో ఉజ్జయిని మహంకాళి బోనాలు జరిగే రోజునే సింగపూర్ లో నిర్వహిస్తున్నట్టు సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ సంవత్సరం బోనాల జాతర మధ్యాహ్నం 1230 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని సమన్వయ కర్తలు తెలిపారు. సింగపూర్ లో ఉన్న తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే కాకుండా అందరు తెలుగు వారితో పాటు ఇతరులు ఈ బోనాల జాతరలో పాల్గొనాలని తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ పిలుపునిచ్చింది. సింగపూర్ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రులు గంగుల కమలాకర్, వి. శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ప్రణాళిక సంఘం చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ కార్యవర్గ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. అందరూ ఈ బోనాల వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎఅూా వారు తొలిసారి 2017 లో బోనాల పండుగ ను నిర్వహించి సింగపూర్ కు ఈ పండుగ ప్రాముఖ్యతని పరిచయం చేసిన రోజులను గుర్తు చేసుకోవడంతో పాటు, ప్రతి ఏడాది జరుపోకోవడం సంతోషకరం అన్నారు.



## తెలంగాణలో బీజేపీ గెలిచే అవకాశమే లేదు.. మోదీపై నిప్పులు చెరిగిన వినోద్ కుమార్

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విమర్శలపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ఘాటుగా స్పందించారు. మోదీ వ్యాఖ్యలపై నిప్పులు చెరిగారు. వరంగల్ బహిరంగ సభలో మోదీ రాష్ట్రంలో బీజేపీ ఓటమిని అంగీకరించారని పేర్కొన్నారు. ఎన్నికలు ఉండే రాష్ట్రాల్లో పర్యటన సందర్భంగా భారీగా నిధులు ఇచ్చి, హామీలు కురిపించే నరేంద్ర మోదీ వరంగల్ సభలో ఒక్క రూపాయి కూడా ప్రకటించ లేదు. ఎలాంటి హామీ ఇవ్వలేదు అని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీజేపీ గెలిచే అవకాశాలు లేవు కాబట్టే మోదీ నిధులు ఇవ్వకుండా, హామీలు లేకుండా ప్రసంగం ముగించారని కోపోద్రిక్తులయ్యారు. మోదీతో సహా ఢిల్లీ బీజేపీ నేతలంతా ఢిల్లీలో ఒక మాట.. గల్లీలో ఒక మాట మాట్లాడతారని వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. జాతీయ రహదారులు తెలంగాణ రాష్ట్ర హక్కు. విభజన చట్టం, పార్లమెంట్ లో ఆమోదం మేరకే రాష్ట్రానికి జాతీయ రహదారులు ఇచ్చారన్నారు. ఉద్యోగాల కామన్ రిక్రూట్‌మెంట్ బిల్లును గవర్నర్ చేత తొక్కిపెట్టి ఇప్పుడు యూనివర్సిటీలో ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని మోదీ



చెప్పడం విడ్డూరంగా ఉందని నిప్పులు చెరిగారు. బీజేపీలోనే 200 మంది వరకు నాయకుల వారసులు రాజకీయాల్లో ఉన్నారు. వారసత్వ రాజకీయాలపై మాట్లాడే అర్హత మోదీకి లేదని తేల్చిచెప్పారు. కొన్ని ట్రైలర్లు ట్రైలర్స్‌కే పరిమితం అవుతాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు. సినిమాలుగా మాత్రం విడుదల కావు. బీజేపీ ట్రైలర్ కూడా అలాంటిదేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీలకు అత్యధికంగా కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చి? ఇప్పుడు తెలంగాణాలో అభివృద్ధి లేదనడం మోదీ ద్వంద వైఖరికి నిదర్శనం అని వినోద్ కుమార్ మండిపడ్డారు.

## బిర్యానీ దుకాణం
### ఎమ్మెల్యే వర్సెస్ మేయర్

విజయవాడ, జూలై 8, స్థాయి పెరిగిన చిల్లర డబ్బుల మీద కక్కుర్తి మాత్రం పోదనే విషయం బెజవాడ నాయకుల విషయంలో స్పష్టంగా కనిపిస్తుంది. రోడ్లపై ఫుడ్ కోర్టుల పేరుతో దుకాణాలు ఏర్పాటు చేయించడం, వాటి నుంచి రోజువారీ వసూళ్ళు చేయడం లాభసాటిగా మారడంతో నేతల మధ్య పోటీ పెరిగింది. ఫుడ్ కోర్టులో వసూళ్లు కళ్లు చెదిరేలా ఉండటంతో దుకాణాల ఏర్పాటు విషయంలో అధికార పార్టీ నేతల మధ్య పోటీ నెలకొంది. విజయవాడలో ఈట్ స్ట్రీట్ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రదేశంలో దుకాణాలను నిర్వహించే విషయంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ భాగ్యలక్ష్మి వర్గాలు రోడ్డున పడి కొట్టుకున్నారు. ఫుడ్ కోర్టు వద్ద తోపుడు బండిపై బిర్యానీ దుకాణం ఏర్పాటు చేసే విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం ఏర్పడింది. ఈ ఘటనలో మేయర్ భాగ్యలక్ష్మి అనుచరుడిపై ఎమ్మెల్యే మల్లాది విష్ణు అనుచరులు దాడి చేయడం కలకలం రేపింది. విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టు పేరుతో ఏర్పాటు చేసిన 'ఈట్ స్ట్రీట్' లో వైసీపీ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. ఆహ్లాదకరంగా ఉండాల్సిన ఈ ప్రాంతంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దుకాణాలు పెట్టేందుకు స్థానిక నేతలకు రోజువారీ అద్దెలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫుడ్ కోర్టులో కేటాయించిన దుకాణాల్లో అనేక అవకతవకలు జరిగాయని గతంలో ఆరోపణలు వచ్చాయి. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కనుసన్నల్లోనే దుకాణాలు ఏర్పాటు చేయాలనే రూల్ అమలు చేయడంపై మిగిలిన నేతలు గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి మేయర్ భాగ్యలక్ష్మి చెప్పారని నూతనంగా ఓ బిర్యానీ బండిని పెట్టించేందుకు ఇద్దరు వీఎంసీ ఉద్యోగులను ఫుడ్ కోర్టుకు పంపించారు. బండి ఏర్పాటు చేస్తున్న సమయంలో ఎమ్మెల్యే విష్ణు అనుచరులు వచ్చి వీఎంసీ ఉద్యోగులను నిలదీశారు. ఫుడ్ కోర్టులో బండి పెట్టాలంటే ఎమ్మెల్యే అనుమతి కావాలని మేయర్ ఎవరు చెప్పడానికి అని వాగ్వాదానికి దిగారు. వీఎంసీ ఉద్యోగులతో పాటు బండి పెట్టేందుకు వచ్చిన వ్యక్తిపై దాడి చేశారు. మేయర్ పంపారని చెప్పినా ఎమ్మెల్యే అనుచరులు వారిపై దాడి చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఫుడ్‌కోర్టులో బండ్లు ఎలా పెడతారో చూస్తామంటూ పరస్పరం హెచ్చరికలు చేసుకున్నారు. ఈ ఘటనలో మాచవరం పోలీసుల నిర్లక్ష్యం కూడా స్పష్టంగా ఉందని తెలుస్తోంది. తరచూ గొడవలు జరుగుతున్నా వాటిని నియంత్రించడంలో మాత్రం విఫలం అవుతు న్నారు. 2015లో విజయవాడ పోలీస్ కమిషనర్‌గా ఏబీ వెంకటేశ్వరరావు ఉన్నసమయంలో రాత్రి పూట అందరికి ఆహారం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఫుడ్ కోర్టుల్ని ప్రారంభించారు. మొదట్లో పూర్తిగా పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఫుడ్ కోర్టు సాగేది. రాత్రి సమయంలో తిరిగే వారిని గుర్తించడం, నేరస్తుల సమాచారాన్ని తెలుసుకునే లక్ష్యాలతో నగరంలో వీటిని ఏర్పాటు చేశారు. మొదట్లో ఫుడ్ కోర్టులను పోలీసులు సమర్థంగా వ్యవహరించినా తర్వాత వాటిని రాజకీయ నేతల చేతుల్లోకి వదిలేశారు. వాటిలో వచ్చే చిల్లర డబ్బులు ఏరుకోడానికి అలవాటు పడిన నాయకులు నగరంలో ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై వ్యాపారాలు చేయించి రోజువారీ అద్దెలు వసూలు చేయించడం మొదలు పెట్టారు.

# దసరా నాటికి టీడీపీ రెడీ

విజయవాడ, జూలై 8, ఎన్నికలకు 10 నెలల ముందే మొదట విడత మేనిఫెస్టో ప్రకటించిన తెలుగుదేశం పార్టీ.. రెండో విడత మేనిఫెస్టోపై కసరత్తు మొదలుపెట్టింది. రాజమండ్రి మహానాడు వేదికగా ఫస్ట్ ఫేజ్ మేనిఫెస్టోను భవిష్యత్ కు గ్యారంటీ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసారు. మహిళలు, యువత, రైతులు, బీసీలు, ఇంటింటికీ మంచినీరు,పూర్ టు రిచ్ వంటి ఆరు అంశాలతో తొలి మేనిఫెస్టోను ప్రకటించారు. ఈ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లున్నారు పార్టీ నాయకులు. మొత్తం 5 జోన్ లలో బస్సుయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి మేనిఫెస్టోను వివరించడంతో పాటు వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నారు టీడీపీ నాయకులు. ఇక వచ్చే దసరాకు రెండో విడత మేనిఫెస్టోను ప్రకటించేలా టీడీపీ కసరత్తు మొదలుపెట్టింది. రెండో విడత మేనిఫెస్టోలో ఏయే అంశాలకు పెద్దపీట వేయనున్నారన్నది ఏపీ రాజకీయ వర్గాల్లో ఆసక్తిరేపుతోంది. ఉద్యోగులతో పాటు మధ్యతరగతి వారికి సంబంధించిన అంశాలను రెండో విడతలో ప్రకటించనున్నట్లు తెలిసింది. అధికారంలోకి వస్తే అమరావతితో పాటు ఏపీ మొత్తం అభివృద్ధి ఎలా చేస్తామనేది కూడా ఇందులో ప్రధానంగా పొందుపరచనున్నట్లు తెలిసింది. ఇప్పటికే మేనిఫెస్టో కమిటీ దీనికి సంబంధించిన కసరత్తు ప్రారంభించింది. వైసీపీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి ఏమాత్రం జరగలేదని చెబుతున్న టీడీపీ?తాము అధికారంలోకి వస్తే ఐదేళ్లలో సంపద సృష్టించడం ద్వారా రాష్ట్రఆన్ని గాడిలో పెడతామని చెప్పుకొస్తుంది. సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలకు నిధులు సమస్య లేకుండా చూస్తామంటున్నారు చంద్రబాబు. దీంతో పాటు మొదటి విడతలో మిగిలిన అంశాలతో పాటు బస్సు యాత్రల ద్వారా ప్రజల నుంచి వచ్చే సూచనలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండో మేనిఫెస్టోను ప్రకటించాలనుకుంటోంది టీడీపీ అధిష్టానం. రెండో విడత మేనిఫెస్టోలో రాష్ట్రాభివృద్ధికి పెద్ద పీట వేయనున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలో పయనిస్తోందని మేనిఫెస్టో ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. రాష్ట్ర రాజధానితో పాటు ఏ జిల్లాను ఎలా అభివృద్ధి చేస్తామనే విజన్ ను ముందుగానే ప్రకటిస్తారని చెబుతున్నారు. గతంలో కూడా జిల్లాల అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టినప్పటికీ పలు కారణాల వల్ల పూర్తి స్థాయిలో అమలుచేయలేకపోయారు. ఈసారి మాత్రం జిల్లాల అభివృద్ధి,సాగునీటి ప్రాజెక్ట్ లు,మౌళికవసతుల కల్పన,ఉపాధి కల్పనకు సంబంధించి నిర్ధిష్ట కాలపరిమితితో ముందుకెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారట. ఇవే అంశాలను రెండో విడత మేనిఫెస్టో లో పొందుపరుస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. దసరా నాటికి 175 నియోజకవర్గాలకు ఇంచార్జిల నియామకం పూర్తి చేసి.. పూర్తిస్థాయి మేనిఫెస్టోను విడుదల చేసి ఎన్నికల బరిలో దిగాలనే ఆలోచనలో చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# స్వర్ణలత కథ చాలా ఉంది...

విశాఖపట్టణం, జూలై 8, విశాఖపట్నంలో వ్యక్తుల్ని భయపెట్టి డబ్బుల్ని దోచుకున్న ముఠాకు సీఐ స్వర్ణలత నేతృత్వం వహించినట్లుగా స్పష్టం కావడం పోలీసు వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఆమెకు ఉన్న రాజకీయ సంబంధాలు, పోలీసు అధికారుల సంఘానికి ఉపాధ్యక్షురాలిగా ఉంటూ చేసిన ఘన కార్యాలపై పోలీసు శాఖలోనే అనేక ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రాజకీయ నేతల ఆశీస్సులు, ప్రభుత్వ మెప్పు కోసం ఆమె .. రాజకీయ ప్రకటనలు కూడా చేసిన సందర్భాలు ఉండటంతో ... సీఐ స్వర్ణలత గత నిర్వాకాలపై సోషల్ మీడియాపై విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. పోలీసులకు.. రాజకీయాలకు సంబంధం ఉండదు. రాజకీయ పరంగా ఏం జరిగినా పోలీసులు జోక్యం చేసుకోకూడదు. కానీ నేరుగా కమిషనర్ ఆఫీసులోనే .. పోలీసు అధికారుల సంఘం ఉపాధ్యక్షురాలు హోదాలో ప్రెస్ మీట్ పెట్టిన స్వర్ణలత.. మాజీ మంత్రి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పోలీసు అధికారుల సంఘం పేరుతో స్పందించవచ్చు కానీ.. కమిషనర్ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి రాజకీయ నాయకుల్ని .. విమర్శించడం.. సవాళ్లు చేయడం వివాదాస్పదమయింది. అయితే ఆమె ఇలా స్పందించడానికి కారణం .. ఆమెకు అండగా ఉన్న వైఎస్ఆర్‌సీపీ నేతల సూచనలేనని చెబుతారు. విశాఖ కమిషనర్ కార్యాయయంలోనే సీఐ స్వర్ణలత చాలా కాలం పని చేశారు. కమిషనర్ కార్యాలయం నుంచే పోలీసు పాలన జరుగుతుంది కాబట్టి..ఆమె తన పోస్టును అడ్వాంటేజ్ గా తీసుకుని అన్ని పోలీసు స్టేషన్ల విషయాల్లోనూ జోక్యం చేసుకునేవారన్న ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీ నేతలతో స్వర్ణలత మంచి సంబంధాలు కొనసాగించి.. సర్వీస్ పరంగా ఇబ్బందులు రాకుండా.. పోస్టింగ్‌ల లాబీయింగ్ కూడా చేస్తారని అంటున్నారు. ఆమె ఇలా బెదిరించి డబ్బులు దోపిడీ చేసిన విషయం బయటకు వచ్చిన తర్వాత .. విశాఖలో ఓ కీలక ప్రజాప్రతినిధి ఆమెపై కేసు పెట్టకుండా ఉన్నత స్థాయిలో ఒత్తిడి తెచ్చారని చెబుతున్నారు. జిల్లా స్థాయిలో సాధ్యం కాకపోవడంతో.. రాష్ట్ర స్థాయి కీలక నేతతోనూ ఫోన్ చేయించారంటున్నారు. కానీ విషయం బయటకు రావడంతో స్వర్ణలతపై కేసు పెట్టక తప్పలేదు. సాధారణంగా పోలీసులు ఇలాంటి పనులు చేస్తే.. డిపార్టుమెంట్ చాలా సీరియస్ గా తీసుకుంటుంది. వెంటనే.. ఆమె ఇంతకు ముందు ఇలా ఎమైనా చేసిందేమో దర్యాప్తు చేస్తారు. కు?ంబసభ్యులు, బంధువులు ఏమైనా అక్రమాస్తులు సంపాదించారేమో చూస్తారు. ఏసీబీ మొత్తం.. ఆ పోలీసు అధికారి వ్యవహారాలన్నింటనీ బయటకు తీస్తుంది. అయితే ఇక్కడ సీఐ స్వర్ణలతపై తప్పని సరి పరిస్థితుల్లో..అదీ కూడా బయట కు తెలిసిందన్న కారణంగా కేసు పెట్టారని.. అందుకే ఆమె ను ఏ 4గా పెట్టారన్న విమర్శలు వస్తున్నాయి. అంత సీరియస్ చర్యలేమీ ఉండవన్న అనుమానాలు ఎక్కువగా వ్యక్తవుతున్నాయి. కంచే చేను మేస్తే.. ఇక ప్రజలకు ఎవరికి చెప్పుకుంటారు ? ఇలాంటి అధికారుల్ని కఠినంగా శిక్షిస్తేనే.. వ్యవస్థపై ప్రజలకు భరోసా ఉంటుందని లేకపోతే నమ్మకం కోల్పోతారన్న అభిప్రాయాలు సామాన్యుల నుంచి వస్తున్నాయి. కరెన్సీ ముఠా కేసులో నాన్ బెయిల్ బుల్ కేసుతాజాగా 90 లక్షల రూపాయల విలువ చేసే 500 నోట్లు ఇస్తే.. కోటి రూపాయల విలువ చేసే 2000 నోట్లు ఇస్తామంటూ రప్పించుకొని.. బాధితులపై బెదిరింపులకు పాల్పడ్డారు హోంగార్డ్స్ ఆర్ఐ స్వర్ణలత. ఈ కేసులో ఆమె చుట్టూ ఉచ్చు బిగుసుకుంది. 2000 రూపాయల కరెన్సీ ముఠా కేసులో నాన్ బెయిల్ బుల్ కేసు నమోదు చేశారు. ద్వారకా పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 61/2023 గా కేసు నమోదు కాగా.. స్వర్ణలత సహా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు రిటైర్డ్ నేవీ ఆఫీసర్ల నుంచి డబ్బులు కొట్టేయడంలో స్వర్ణలతకు కానిస్టేబుల్, హోంగార్డ్ సహకరించి కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. స్వర్ణలతోపాటు మిగతా ముగ్గురు నిందితులపై 386, 341, 506 తీ/లి 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 12 లక్షల్లో స్వర్ణ లత 5 లక్షలు నొక్కేశారని పోలీసులు చెబుతున్నారు. అలాగే ఆమె సిబ్బంది మరో రెండు లక్షలు కాజేసినట్లు తెలుస్తోంది. ఈ నగదు మార్పిడి వ్యవహారంలో మధ్యవర్తిగా ఉన్న సూరిబాబు బాధితులను బెదిరించి 5 లక్షలు లాగేశారు. ఇలా వసూలు చేసిన 12 లక్షల రూపాయల బ్యాగుతో సూరిబాబు పరార్ అయ్యేందుకు ప్రయత్నించారు. అయితే బాధితులైన నేవీ రిటైర్డ్ ఆఫీసర్లు శ్రీధర్, హేమ సుందర్ లు అతడిని అడ్డుకున్నారు. అక్కడే కథ మరో మలుపు తిరిగింది. తనను శ్రీధర్, హేమసుందర్ అడ్డుకోవడంతో కోపోద్రిక్తుడైన సూరిబాబు.. అనుచరులను పిలిపించాడు. తనపై దాడికి పాల్పడుతున్నారంటూ ముగ్గురు వ్యక్తులకు ఫోన్ చేసి పిలిచాడు. దీంతో అక్కడకు చేరుకున్న స్వర్ణలత తన సిబ్బంది చేత బాధితులను బెదిరించారు. ఈక్రమంలోనే ఎంవీపీ పోలీసులు కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. స్వర్ణలత వద్ద కోటి రూపాయల విలువైన 2 వేల రూపాయల నోట్లు వరకూ ఉన్నాయి. ఇటీవలే రెండు వేల రూపాయలను తిరిగి తీసుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. దీంతో వాటిని ఎలాగైన మార్చుకోవాలనుకున్నారు. నేరుగా బ్యాంకుకు వెళ్లలేదు. తెలిసిన వాళ్ల ద్వారా తన వద్ద ఉన్న రెండు వేల రూపాయల నోట్లను ఎవరికైనా అంటగట్టాలనుకున్నారు. ఈ క్రమంలోనే సదరు అధికారికి ఓ నేవీ రిటైర్డ్ అధికారులు తగిలారు. వారి వద్ద కోటి రూపాయల వరకు నగదు ఉందని గ్రహించిన ఆ అధికారి వారికి టోకరా వేశారని టాక్. 90 లక్షల రూపాయల 500 నోట్లు ఇస్తే.. కోటి రూపాయలు ఇస్తానన్న మాట వాళ్లతో చెప్పారు స్వర్ణలత గ్యాంగ్. వాళ్లు కూడా ఓకే అన్నట్టు సమాచారం. రెండు గ్రూప్‌ల మధ్య డీల్ కుదిరిన తర్వాత నోట్ల మార్పిడీ జరిగింది. అయితే ఇక్కడే అధికారి తన తెలివితేటలు ఉపయోగించారు. పోలీసు అధికారి మాటలు నమ్మిన రిటైర్డ్ నేవీ ఆఫీసర్లు శ్రీధర్, హేమ సుందర్ లు 90 లక్షల విలువ చేసే 500 రూపాయల నోట్లు పట్టుకొని వచ్చారు. ఈ క్రమంలోనే వీరి వద్ద నుంచి స్వర్ణలతు అండ్ గ్యాంగ్ 12 లక్షల రూపాయలు కొట్టేసింది.

# అంగన్వాడీలో 19 రకాల వస్తువులతో కిట్లు

గుంటూరు, జూలై 8, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారుల కోసం అద్భుతమైన కిట్లను అందించేందుకు సిద్ధం అవుతోంది. ఆడుతూ పాడుతూ చదువుకునే చిన్నారుల మేధస్సుకు పదును పెట్టే విధంగా ఉండే వస్తువులను ఈ కిట్టులో చేర్చింది. ఒక పలక, రెండు పెన్సిళ్లు, 12 స్కచ్ పెన్సిళ్లు, ఓ రబ్బర్, షార్ప్ నర్ తో కూడిన కిట్టును ప్రతీ విద్యార్థికి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. అయితే ఈ నెలాఖరులోగా వీటిని చిన్నారులను అందివ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. 3 నుంచి ఆరేళ్ల వయసు గల చిన్నారులకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అందించి... వారి చదువుకు బలమైన పునాదులు వేసేలా ఈ కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న 8.50 లక్షల మంది పిల్లలకు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని చేపట్టబోతుంది. ఇటీవలే 19 రకాల ఆట వస్తులతో ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి ఒక్కో కిట్టును అందజేసింది. ఆ కిట్ లో చిన్నారులకు ఉపయోగపడే మ్యాట్, సాఫ్ట్ బాల్, చెక్కతో చేసిన సంఖ్యల పజిల్, పెగ్ బోర్డు, అబాకస్, చెక్క బూట్లు, బిల్డింగ్ బ్లాక్ లు, గమ్ స్టిక్స్, 25 ముక్కల రంగుల పేపర్లు, 5 సెట్ల వాటర్ కలర్స్, 5 సెట్ల స్కెచ్ పెన్నులు, 5 ప్యాకెట్ల పెన్సిళ్లు, 5 రబ్బర్లు, 5 షార్ప్ నర్లు. నమూనాల ట్రేసింగ్ బోర్డు, డాఫ్లి, బ్లోయింగ్ సంగీత వాయిద్యాలు, 20 పలకలు బొమ్మలు తయారు చేసేలా 5 సెట్ల మౌల్డింగ్ క్లే, మూడు ప్యాకెట్ల డస్ట్ ఫ్రీ సుద్దలు, బంతితో బాస్కెట్ బాల్ హోప్, 20 కథల పుస్తకాలు అందించారు. ఇదే కాకుండా అంగన్‌వాడీలకు అందించే ఆహారంలో మునగాకును ప్రభుత్వం చేర్చింది. ఇప్పటి వరకు పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన మెను విజయవంతం అవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని చూస్తోంది ప్రభుత్వం. పోషల విలువలు ఎక్కువ ఉండే మునగాకు వారానికి రెండు రోజులు అందివ్వనున్నారు. దీని వల్ల గర్భిణులు బాలింతలు, చిన్నారల ఆరోగ్య సమస్యలకు చెక్ చెప్పవచ్చని ఆలోచన. మునగాకు చేసే మేలు మరే ఇతర ఆకు కూరలు చేయవని చాలా మంది నమ్ముతున్నారు. రోజువారి ఆహారంలో దీన్ని భాగంగా చేసుకోమని వైద్యులు కూడా చెబుతున్నారు. పసిబిడ్డలకు పాలిచ్చే తల్లులు మునగాకును తీసుకుంటే పిల్లల ఆరోగ్యం బాగుంటుంది. దీన్ని ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. మునగాకులో పోషకాలు, ఖనిజాలు, ఫైబర్ ఉంటాయి. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. మునగాకులో ఉంటే ఫ్లేవానాయిడ్లు కారణంగా రక్తపోటును తగ్గిస్తుంది. చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, రక్తంలో చక్కెర, కొవ్వులను నియంత్రించి.. గుండె పని తీరు మెరుగు పరచడంలో ఇది బాగా పని చేస్తుంది. అందుకే దీన్ని అంగన్‌వాడీ మెనూలో చేర్చాలని ప్రభుత్వం ప్లాన్ చేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టింది. ఓ గ్రామంలో మునగ చెట్లను పెంచి ఆ చెట్టు నుంచి వచ్చే ఆకులను గర్భిణులకు, బాలింతలకు అందజేసింది. మునగాకు పప్పు, మునగాకు కూర ఇలా ఏదో రూపంలో లబ్దిదారులకు అందజేసింది. వారానికి రెండు రోజులు దీన్ని ఇవ్వాలని ఇప్పుడు నిర్ణయించారు.

# అందుబాటులోకి కవచ్...

శ్రీకాకుళం, జూలై 8, టెక్నాలజీలో కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా సైబర్ మోసాలు కూడా పెరిగిపోతున్నాయి. మనకు తెలియకుండానే మన మొబైల్స్‌లోకి ఏవేవో యాప్‌లు వచ్చి చేరుతున్నాయి. అలా వచ్చి చేరుతున్న యాప్‌ల విషయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా మనకు తెలియకుండానే సాఫ్ట్‌వేర్‌లు ఇన్‌స్టాల్ అయి ఫోన్‌లో డేటా సైబర్ కేటుగాళ్ల చేతికి చేరిపోతుంది. అలా సేకరించిన డేటాతో మన వ్యక్తిగత సమాచారం సేకరించి మనల్ని బ్లాక్ మెయిల్ చేసేవారు కొందరైతే?లింకులు, ఆ యాప్‌ల ద్వారా మన బ్యాంక్ అకౌంట్లును ఖాళీ చేసేస్తున్నారు మరికొందరు. జరగవలసిన నష్టమంత జరిగి, మన అకౌంట్ ఖాళీ అయ్యాక గాని సైబర్ మోసం జరిగినట్లు గుర్తించలేము. మరికొందరికి అయితే ఈ యాప్‌ల విషయంలో కాస్త అనుమానం వచ్చినా వాటిపై క్లారిటీ తీసుకునేందుకు ఎవరినీ సంప్రదించాలి, ఎలా బయటపడాలి అనేది తెలియదు. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖ ఓ అడుగు ముందుకేసింది. సైబర్ నేరాలకు చెక్ పెట్టేందుకు పబ్లిక్ కోసం శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద దిశ సైబర్ కవచ్ సాఫ్ట్‌వేర్ మిషన్ ను అందుబాటులోకి తెచ్చింది. మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైబర్ మిషన్‌కు కనెక్ట్ చేసి స్కాన్ చేస్తే అందులో ఉన్న వైరస్,సైబర్ మాల్వార్‌తో పాటు తెలియకుండా ఇన్స్టాల్ అయిన యాప్‌లను కూడా గుర్తించి తొలగించవచ్చు. దిశ సైబర్ కవచ్ చూడటానికి ఏటీఎం మిషన్ తరహాలోనే ఉంటుంది. మొబైల్ ఛార్జింగ్ పిన్ నుంచి యూఎస్‌బీ కేబుల్ ద్వారా సైబర్ కవచ్ మెషిన్‌కు అనుసంధానం చేస్తే.. ఆ మొబైల్‌లో ఉన్న సమాచారాన్ని బట్టి వైరస్‌ను గుర్తించవచ్చు. వాటిని వెంటనే డిలీట్ చేసుకోవచ్చు. ఎవరైనా సరే వచ్చి తమ కార్యలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ మెషిన్‌కు ఫోన్‌ను అనుసంధానం చేసి వైరస్‌ను డిలీట్ చేసుకోవచ్చునీ.. తమ సిబ్బంది కూడా సహాయం అందిస్తారని జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక చెబుతున్నారు. ఈ మెషిన్ దగ్గర సహాయంగా ఉండేందుకు ఒకరికి శిక్షణ కూడా ఇచ్చామని ఎవరైనా వచ్చి ఈ సేవలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు . ఈ మోనిటర్ ద్వారా ఎటువంటి వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించబడదని కూడా ఎస్పీ స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు చెక్ పెట్టేలా దిశ సైబర్ కవచ్ సాఫ్ట్‌వేర్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందంటున్నారు.

# బెజవాడలో 30 కే టమాట



విజయవాడ, జూలై 8, టమాటా ప్రజల్ని ఠారెత్తిస్తోంది. దీంతో ప్రజలు టమాటా కొనాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. కిలో టమాటా కంటే.. కేజీ చికెన్ తెచ్చుకోవాంటూ వాపోతున్నారు. మరోవైపు కూరగాయల ధరలు సైతం చుక్కలనంటుతున్నాయి. దీంతో సామాన్యులు బోరుమంటున్నారు. ఇదిలా ఉంటే, మండిపోతున్న టమాటా రేటుతో దొంగలు తెగబడుతున్నారు. తోటల్లోని టమాటా పంటను దొంగిలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు రాజకీయ నేతలు సైతం ప్రజలకు ఉచితంగా టమాటాలు పంపిణీ చేస్తున్నారు. ఏపీలోని విజయవాడలో టిడిపి నేత బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో ప్రజలకు టమో టాల పంపిణీ నిర్వహించారు. పేదలకు ఉచితంగా, ఇతరులకు కిలో ముప్పై రూపాయల చొప్పున అందజేశారు. విజయవాడ రథం సెంటర్ లో తోపుడు బండి పై పెట్టి పంపిణీ చేశారు బుద్దా వెంకన్న. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ.. నిత్యావసర ధరలను నియంత్రణ చేయడంలో ఏపీ సర్కార్ విఫలమైందని ఆరోపించారు. ధరల స్థిరీకరణ కోసం మూడు వేలకోట్లు కేటాయిస్తామని ముఖ్యమంతి జగన్ మోహన్ రెడ్డి మాట తప్పారని అన్నారు. టమెటా కిలో వంద నుంచి 150రూపాయలు ధర పలుకుతుందని తెలిపారు. మొక్కు బడిగా సబ్సిడీ పై టమోటా పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థ గురించి గొప్పగా చెప్పుకునే సిఎం.. వారి ద్వారా ఇంటింటికీ రెండు కిలోల టమాటా ఎందుకు పంపిణీ చేయటం లేదని బుద్దా వెంకన్న ప్రశ్నించారు. చిత్తశుద్ధి లేని ఏపీ ప్రభుత్వం తూతూ మంత్రంగా కొద్దిమందికి మాత్రమే టమోటా పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. తులం బంగారం కన్నా టమోటానే కావాలని మహిళలు కోరే పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. టమోటా ధర అదుపులోకి వచ్చే వరకు ఇంటింటికి కిలో టమాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు పశ్చిమ నియోజకవర్గం లో కిలో ముప్పై రూపాయలుకే ప్రజలకు టమాటా అందిస్తామని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. పేదల ప్రజలకు పూర్తి ఉచితంగా టమాటాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇలా ప్రతిరోజూ 500కిలోల వరకు పేదలకు టమాటా పంపిణీ చేస్తామని చెప్పారు. మరోవైపు ప్రభుత్వ తీరుపై ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తామని బుద్దా వెంకన్న వెల్లడించారు

## ఆర్టీసీ బస్సు బోల్తా..ప్రయాణికులకు గాయాలు

అనకాపల్లి అనకాపల్లి జిల్లాలో ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. శనివారం తెల్లవారు జాము న జంగారెడ్డి గూడెం నుండి విశాఖప ట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కాసింకోట దగ్గర జాతీయ రహదారిపై బోల్తా కొట్టిం ది. ఈ ప్రమాదం లో దాదాపు 30 మందికి గాయాలు అయ్యాయి. పెద్ద ప్రమాదం జరుగకపోవడంతో వారంతా ప్రాణాలతో బయటపడ్డారు. ముందు వెళ్తున్న లారీని వెనుక నుండి ఢీకొని అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకు పోయింది. బస్సు డ్రైవర్ తప్పిదం ఉందని స్థానికులు అంటున్నారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసారు. గాయపడిన వారిని స్థానిక హాస్పటల్ లో చేర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీవో మృతి

కడప కడప నగరం ఆలంఖాన్ పల్లి ఇస్కాన్ సర్కిల్ రాజశఖరరెడ్డి విగ్రహం సమీపంలో రోడ్డు ప్రమాదం శనివారం ఉదయం జరిగింది. ఒక లారీ అదుపు తప్పి మినీ లారీని ఢీకొంది. మినీ లారీ ఢీకొని పక్కనే ఉన్న ఆర్టీవో వాహనంపై ఆ లారీ పడింది. ఈ ప్రమాదంలో కారులో వున్నఆర్టీవో శివప్రసాద్ తో పాటు కానిస్టేబుల్ కేశవ మరో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిర్జీవంగా...డల్ గా ఉన్న చర్మాన్నిఆపిల్ ఫేస్ వాష్ తో గుడ్ బై చెప్పండి!



ఈ ప్రపంచంలోని ప్రతిఒక్కరి చర్మం భిన్నరకాలుగా ఉంటుంది. కొందరికి పొడి చర్మం ఉండగా, కొందరికి జిడ్డు చర్మం ఉంటుంది. కొందరికి మందపాటి దృఢమైన చర్మం ఉంటే, కొందరికి అత్యంత సున్నితమైన చర్మం ఉంటుంది. క్రమంగా ప్రతి ఒక్కరూ వారి వారి చర్మ రకాల మీద ఆధారపడి ఉత్పత్తులను ఎన్నుకుంటూ ఉంటారు. మార్కెట్లో కొనుగోలు చేసే అనేక రకాల ఉత్పత్తులలోని రసాయనాల కారణంగా, అవి మీ చర్మానికి హాని కలిగించే అవకాశాలు అధికంగా ఉంటాయని సౌందర్య నిపుణులు, చర్మ వైద్యులు తరచుగా హెచ్చరిస్తూనే ఉంటారు. క్రమంగా సహజ సిద్ధంగా ఇంట్లోనే అందుబాటులో ఉండే ఉత్పత్తులను, మన చర్మానికి ఏవిధంగా వినియోగించవచ్చునో కూడా తెలియబరుస్తున్నారు. ఇవి మీ చర్మానికి సహజసిద్ధమైన మెరుగులను, అందాన్ని ఇస్తూనే, చర్మాన్ని ఆరోగ్యకర స్థితిలో ఉంచుతాయి కూడా.చర్మ సంరక్షణ కోసం ఇంట్లోనే అందుబాటులో ఉండే ఉత్పత్తుల గురించి, ఇదివరకే మీరు ఎన్నో తెలుసుకుని ఉంటారు. అయితే, మీ చర్మ సంరక్షణలో భాగంగా ఎప్పుడైనా ఆపిల్స్ ఉపయోగించారా ? విటమిన్ సి ప్రధానంగా ఉంటూనే, అనేక ఇతరత్రా శక్తివంతమైన ఆవశ్యక పోషకాలను కలిగి ఉన్న ఆపిల్, ఆరోగ్యకరమైన చర్మానికి గొప్ప ఎంపికగా ఉంటుందని చెప్పబడింది. ఇవి మీ చర్మంలోని కొల్లాజెన్ను అరికట్టడానికి ఎంతగానో సహాయపడుతాయి. అంతేకాకుండా మెలనిన్ ఉత్పత్తిలో కూడా సహాయం చేస్తాయి. మీ చర్మం యొక్క రంగుకు బాధ్యత వహించే ముఖ్యమైన పిగ్మెంట్లను కూడా అందిస్తుందని చెప్పబడుతుంది.అన్నిటినీ మించి, మీ చర్మాన్ని కాంతివంతం చేయడంలో మరియు హైడ్రేట్ చేయడం, పోషణను అందించడానికి ఆపిల్స్ ఎంతగానో మీకు సహాయం చేస్తాయని మీకు ఇదివరకే తెలుసు. ఆపిల్స్, చర్మం మీది చారలను, సన్నటి గీతలను మరియు ముడతలను తగ్గించడం ద్వారా వృద్ధాప్య సంకేతాలను (యాంటీ ఏజింగ్ లక్షణాలు) దూరంగా ఉంచగలదు. అంతేకాకుండా, ఆపిల్స్ మీ చర్మాన్ని సాధ్యమైనంత వరకు ఎండ వలన కలిగే చర్మ నష్టం నుండి కాపాడుతుంది. మరియు సన్ టాన్, సన్ బర్న్ నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. నిజానికి వాటి శీతలీకరణ లక్షణాలకు ధన్యవాదాలు చెప్పుకోక తప్పదు. అంతేకాకుండా, మొటిమల సమస్యలకు, డార్క్ స్పాట్స్, నల్ల మచ్చల చికిత్సలోనూ ఆపిల్ అత్యుత్తమంగా పనిచేస్తుందని చెప్పబడింది.ఆపిల్ మీ చర్మానికి గొప్ప టోనర్ వలె పనిచేస్తుంది. మరియు అన్ని చర్మ రకాలకు సిఫార్సు చేయబడుతుంది. ఇవి మీ చర్మాన్ని బిగుతుగా చేయడానికి, మీ చర్మం యొక్క పిహెచ్ లెవల్స్ సంతులనం చేయడానికి, పునరుద్ధరించడానికి మరియు నిర్వహించడానికి సహాయపడతాయి. ఇవి అధిక మోతాదులో చేరుతున్న జిడ్డును తగ్గించడంలో కూడా ఉత్తమంగా సహాయపడుతాయి. అదనంగా, ఆపిల్స్ కళ్ల సంరక్షణలో కూడా సమర్థవంతమైన పరిష్కారంగా భావిస్తారు. తరచుగా క్రమంతప్పకుండా వినియోగించిన ఎడల కంటి చుట్టూ ఉన్న డార్క్ సర్కిల్స్ తొలగించడానికి కూడా ఉత్తమంగా పనిచేస్తుందని చెప్పబడింది.టోనర్, స్క్రబ్, ఫేస్ మాస్క్ లేదా ఫేస్ వాష్ మొదలైన అనేక రకాల చర్మ సంరక్షణా పద్ధతుల దృష్ట్యా ఆపిల్స్ వినియోగించవచ్చు. మీకిష్టమైన ఆపిల్ ఫేస్ వాష్ ఇంట్లోనే తయారు చేసుకునే విధానం గురించి తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇక్కడ ఈ వ్యాసంలో ఆపిల్ ఫేస్ వాష్ తయారీ పద్ధతులలో శీఘ్రమైన మరియు సులభమైన పద్ధతిని పొందుపరచడం జరిగింది. మరిన్ని వివరాలకు వ్యాసంలో ముందుకు సాగండి.వఆపిల్ ఫేస్-వాష్ ఇంట్లోనే తయారుచేసే విధానం :కావలసిన పదార్థాలు :? 1 ఆపిల్? 2 టేబుల్ స్పూన్ల తేనె? 1 టేబుల్ స్పూన్ రోజ్ వాటర్? 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు? 1 టేబుల్ స్పూన్ జోజోబా ఆయిలతయారుచేసే విధానం :? ఆపిల్ను చిన్న ముక్కలుగా కట్ చేసుకుని, గుజ్జుగా మారే వరకు గ్రైండ్ చేయాలి. తర్వాత ఈ గుజ్జుని ఒక బౌల్లోనికి తీసుకోండి..? ఒక చిన్న గిన్నెలోనికి తేనెను తీసుకోండి.? తరువాత, తాజాగా సంగ్రహించిన కలబంద గుజ్జుని తేనెలో కలిపి, రెండు పదార్థాలను మిశ్రమంగా చేయండి.? ఈ మిశ్రమానికి కొంత రోజ్ వాటర్ జోడించి మరలా కలపండి.? చివరగా, ఈ మిశ్రమానికి కొంత జొజోబా నూనెను జోడించి, అన్ని పదార్థాలను బ్లెండ్ చేయండి.? ఇప్పుడు ఆపిల్ గుజ్జును తీసుకొని, మిశ్రమానికి జోడించి, ఒక స్థిరమైన మిశ్రమం తయారయ్యేంత వరకు అన్ని పదార్థాలను బాగుగా కలపండి.? ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్ లోనికి బదిలీ చేయండి. మరియు భవిష్యత్తు వినియోగం కొరకు చల్లని మరియు పొడిగా ఉండే ప్రదేశంలో నిల్వ చేయండి.? మీ ముఖాన్ని సాదా నీటితో శుభ్రపరచి, తర్వాత మీ చేతులలో కొంత ఆపిల్ ఫేస్ వాష్ తీసుకొని, మీ వేలికొనను ఉపయోగించి మీ ముఖానికి మసాజ్ చేయండి.? సుమారు నిమిషం పాటు మసాజ్ చేసి, కడిగేయాలి.? మీ ముఖాన్ని చల్లటి నీటితో శుభ్రపరచి, శుభ్రమైన టవల్తో ముఖంపై నీటిని తొలగించండి.? ఆశించిన ఫలితాల కోసం ప్రతిరోజూ ఈ ఆపిల్ ఫేస్ వాష్ని అనుసరించండి.? ఇది సహజ సిద్ధమైన ఫేస్ వాష్ అయినందువలన, ఎటువంటి హానికరమైన రసాయనాలను కలిగి ఉండదు.? ఇది అన్ని రకాల చర్మాలకు నిస్సంకోచంగా ఉపయోగించవచ్చు. మరియు సున్నితమైన చర్మం ఉన్నవారికి కూడా ఇది ఒక గొప్ప ఎంపికగా సూచించబడుతుంది.ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర మేకప్, ఫాషన్, ఆరోగ్య, జీవనశైలి, ఆహార, మాతృ శిశు సంబంధ, వ్యాయామ, లైంగిక, ఆధ్యాత్మిక, జ్యోతిష్య, హస్త సాముద్రిక, తదితర విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసంపై మీ అభిప్రాయాలను, వ్యాఖ్యలను క్రింద వ్యాఖ్యల విభాగంలో తెలియజేయండి? ఇది అన్ని రకాల చర్మాలకు నిస్సంకోచంగా ఉపయోగించవచ్చు. మరియు సున్నితమైన చర్మం ఉన్నవారికి కూడా ఇది ఒక గొప్ప ఎంపికగా సూచించబడుతుంది.

# వివాహ గడియలు సమీపిస్తున్నాయా ? అయితే మీరు తప్పక ఆచరించదగిన 12 ఫేస్ ప్యాక్స్ ఇవే..!

మీ వివాహ గడియలు సమీపిస్తున్నాయా ? వివాహానికి ముందుగల సమయం మీకు కొంచం గందరగోళ వాతావరణంగా ఉంటుంది అనడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. అందం నుండి వస్త్రధారణ వరకు ప్రతి అంశంలోనూ ప్రత్యేక ప్రణాళికలు అవసరమవుతాయి. ఒకరకరంగా చెప్పాలంటే, ఈ సమయం ఒక అందమైన మధురానుభూతిగా ఉంటుంది. అయితే మీ పెళ్లి రోజున మీరు అందమైన ప్రకాశవంతమైన చర్మంతో కనపడాలని కోరుకుంటున్న వారైతే, మీ చర్మం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరంగా ఉంటుంది. బ్యూటీపార్లర్లలో ఫేషియల్ వంటి వాటికి పూనుకుంటే, అది కృత్రిమంగానే కాకుండా, అధిక ఖర్చుతో కూడుకుని ఉంటుంది.కావున డబ్బును సమయాన్ని వృధా చేయకుండా, ఇంట్లోనే సహజ సిద్ధమైన అందాన్ని పొందాలని భావిస్తున్న ఎడల, గృహ చిట్కాలను పాటించక తప్పదు. ఇవి మీకు సహజ సిద్ధమైన చర్మ సౌందర్యాన్ని అందివ్వడమే కాకుండా, తక్కువ ఖర్చుతో కూడుకుని ఉంటాయి. క్రమంగా, మీరు అనుసరించదగిన సహజ సిద్ధమైన ఫేస్ పాక్ల గురించిన సమగ్ర వివరాలను ఈ వ్యాసంలో పొందుపరచడం జరిగింది. మరిన్ని వివరాల కోసం వ్యాసంలో ముందుకు సాగండి.1. తేనె మరియు టమోటో జ్యూస్ మాస్క్ :తేనె చర్మానికి సహజ సిద్ధమైన మాయిశ్చరైజర్ వలె పనిచేస్తుంది. ఇది యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉండి, చర్మాన్ని శుభ్రపరుస్తుంది. అంతేకాకుండా ఇది చర్మం పెళుసుగా మారకుండా, మృదువుగా ఉండేలా ఎక్స్ ఫోలియేట్ చేస్తుంది. టొమాటాలో లైకోపీన్ ఉంటుంది, ఇది హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి.కావలసిన పదార్థాలు :? 1 టేబుల్ స్పూన్ తేనె? 2 టేబుల్ స్పూన్ల టమోటా రసంఉపయోగించే విధానం :? ఈ రెండు పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకుని మిశ్రమంగా కలపండి.? మిశ్రమాన్ని మీ ముఖంపై సమానంగా నలువైపులా విస్తరించునట్లు వర్తించండి.? దీనిని 25 నిమిషాలపాటు అలాగే ఉంచండి.? సాధారణ నీటిని ఉపయోగించి శుభ్రపరచండి.2. అవకాడో మరియు తేనె మాస్క్ విటమిన్లు మరియు ఖనిజాలు కలిగిన, అవకాడో చర్మానికి పోషణనిస్తుంది. అవకాడోలో విటమిన్ ఎ, సి, ఇ మరియు కె, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి పోషకాలతో సమృద్ధిగా ఉండి మీ చర్మానికి సహజ సిద్ధమైన గ్లో



ఇవ్వడంలో సహాయపడుతుంది.కావలసిన పదార్థాలు :? 1 పండిన అవకాడో? 1 టేబుల్ స్పూన్ ముడి తేనె? 1 టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెఉపయోగించే విధానం :? అవకాడోను, ఒక గిన్నెలో వేసి దానిని గుజ్జు వచ్చేవరకు మాష్ చేయాలి.? గిన్నెలో తేనె మరియు కొబ్బరి నూనెలను చేర్చి వాటిని బాగా మిక్స్ చేసి మిశ్రమంలా చేసుకోవాలి.? ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై నలుదిక్కులా సమానంగా విస్తరించునట్లు వర్తించాలి.? పొడిగా మారేవరకు 20 నుండి 30 నిమిషాలపాటు వదిలేయండి.? శుభ్రమైన కాటన్ క్లాత్ తీసుకుని గోరు వెచ్చని నీటిలో నానబెట్టుకోవాలి.? ఈ కాటన్ క్లాత్ లేదా కాటన్ బాల్ ఉపయోగించి మీ ముఖాన్ని తుడవండి.? కొంతసేపటి తర్వాత మాయిశ్చరైజర్ రాయాలి.గమనిక : పొడిచర్మం కలిగిన వారికి ఈ ఫేస్ పాక్ ఉత్తమంగా ఉంటుంది.3. కలబంద మరియు పసుపు :కలబంద మొటిమలు మరియు మచ్చలతో పోరాడేందుకు సహాయపడుతుంది. ఇది యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగిఉంటుంది. అంతేకాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా మరియు ప్రకాశవంతముగా ఉంచుతుంది. పసుపులో యాంటీ సెప్టిక్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఈ లక్షణాలు మొటిమలతో పోరాడి మీ సమస్యను తగ్గుముఖం పట్టించగలదు.? 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు.? చిటికెడు పసుపుఉపయోగించే విధానం :? రెండు పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకొని, బాగా కలపండి.? దీనిని మీ ముఖంపై నలుదిక్కులా విస్తరించునట్లు వర్తించండి.? పొడిగా మారేవరకు 20 నిమిషాల పాటు అలాగే వదిలివేయండి.? సాధారణ నీటితో దానిని శుభ్రపరచండి? పొడి తువాలుతో ముఖం మీది నీటిని తొలగించండి.? ఆశించిన ఫలితాల కోసం వారంలో కనీసం రెండు మార్లు దీన్ని అనుసరించండి.గమనిక: ఈ మాస్క్ జిడ్డు చర్మానికి అనువుగా ఉంటుంది.4. నిమ్మ మరియు పాలపొడి :4. నిమ్మ మరియు పాలపొడి :నిమ్మ యాంటీ ఆక్సిడెంట్స్తో సమృద్ధిగా ఉండి, ఫ్రీ రాడికల్ (స్వేచ్ఛా రాశులు) సమస్యతో పోరాడడంలో సహాయపడుతుంది. క్రమంగా ఇది మొటిమలతో పోరాడుతూ, చర్మాన్ని నునుపుగా ఉంచేందుకు తోడ్పడుతుంది. పాలపొడి మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. క్రమంగా ఇది మొటిమలతో పోరాడేందుకు సహాయపడుతుంది. మరియు చర్మాన్ని శుభ్రంగా మరియు ప్రకాశవంతముగా ఉంచుతుంది.కావలసిన పదార్థాలు :? 1 స్పూన్ పాలపొడి? కొన్ని చుక్కల నిమ్మరసంఉపయోగించు విధానం :? మిల్క్ పొడర్లో నిమ్మరసం వేసి, మిశ్రమంలా చేసుకోవాలి.? ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై సమానంగా అప్లై చేయాలి.? పొడిగా మారేవరకు కనీసం 20 నిమిషాలపాటు, అలాగే ఉంచండి.? తరువాత చల్లటి నీటితో దానిని శుభ్రపరచండి.

# వాటర్ మెలోన్ ఫేస్ ప్యాక్ మరియు దాని ప్రయోజనాలు

పుచ్చకాయ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. వేసవి కాలానికి ఊరటగా ఉండే పుచ్చకాయ నీటి శాతంలో అధికంగా ఉంటుంది. తియ్యగా ఉండడమే కాకుండా, మానసికంగా ఉత్తేజాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా, శరీరంలో నీటి స్థాయిలను పెంచడంతో పాటు, డీహైడ్రేషన్ సమస్యలకు చెక్ పెట్టేందుకు దోహదపడుతుంది. దీనిలో ఉండే పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. క్రమంగా పుచ్చకాయ లేని వేసవిని ఊహించుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. కానీ, కేవలం ఈ పుచ్చకాయ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మీ చర్మానికి మరియు జుట్టుకు కూడా ఎంతో మేలు చేకూరుస్తుందని చెప్పబడింది. చర్మ సంరక్షణ కొరకు సిఫారసు చేయబడిన పండ్లలో పుచ్చకాయకు ఎందుకంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది? పుచ్చకాయలో అత్యంత ముఖ్యమైన విటమిన్లు మరియు పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా లైకోఫేన్ అనే ప్రత్యేకమైన పదార్థం, మీ చర్మం నుంచి ఫ్రీ రాడికల్స్ తొలగించడంలో సాయపడుతుంది, తద్వారా చర్మం పాడవకుండా కాపాడగలుగుతుంది. మీరు పుచ్చకాయను రోజువారీగా ఆహార ప్రణాళికలో జోడించుకోవచ్చు, క్రమంగా దీని యొక్క అద్భుతమైన ప్రయోజనాలను శరీరానికి అందించవచ్చు. లేదా ఫేస్ మాస్క్, క్లెన్సర్స్, హెయిర్ మాస్కు లేదా కండిషనర్ల రూపంలో మీ చర్మం మరియు జుట్టు సంరక్షణా చర్యలలో భాగంగా కూడా దీనిని చేర్చవచ్చు. అయితే, మనం ఈ రెసిపీని ప్రారంభించడానికి ముందుగా, మీ స్కిన్ కేర్ విషయంలో పుచ్చకాయ ఏవిధంగా సహాయం చేస్తుందో తెలుసుకోడానికిగల ముఖ్యమైన కారణాల జాబితాను తెలుసుకుందాం. చిజీబివతీఎవశ్రీనీని చర్మానికి పుచ్చకాయ వలన కలిగే ప్రయోజనాలు : విటమిన్ ం, ః6, మరియు అ తో లోడ్ చేయబడిన పుచ్చకాయ నిజంగా ఒక దివ్య ఫలమనే చెప్పవచ్చు. అంతేకాకుండా ఇది చర్మ సంరక్షణలో కూడా అద్భుతమైన ఫలితాలను అందిస్తుంది. ? ఇది మీకు ప్రకాశమైన చర్మాన్ని ఇస్తుంది. ? ఇది మీ చర్మాన్ని పోషకమయం చేస్తుంది. ? ఇది మీ చర్మాన్ని తేమగా మరియు హైడ్రేట్ చేస్తుంది. ? ఇది ఒక నేచురల్ స్కిన్ టోనర్ గా మరియు క్లెన్సర్ వలె పనిచేస్తుంది. ? ఇది యాంటీ ఏజింగ్ ఏజెంట్ వలె పనిచేస్తుంది. ? ఇది మీ చర్మంలో అదనపు నూనెల ఉత్పత్తిని నిరోధిస్తుంది. ? ఇది మీ పొడి చర్మానికి ఉత్తమమైన ట్రీట్మెంట్. ? ఇది టాన్ తొలగిస్తుంది. ? ఇది మీకు ముడుతలు లేని చర్మాన్ని అందిస్తుంది మరియు చారలను తొలగిస్తుంది. ? ఇది మొటిమలను, ఆక్నే సమస్యను కూడా నివారిస్తుంది. పుచ్చకాయతో ఫేస్-మాస్క్ లను తయారు చేసే విధానం : 1. పుచ్చకాయ - తేనె : 1. పుచ్చకాయ - తేనె : యాంటీ బ్యాక్టీరియల్ (క్రిమినాశక తత్వాలు) మరియు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉన్న తేనె బాక్టీరియాను నిర్మూలించడమే కాకుండా, చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి, చర్మ పోషణకు తోడ్పడుతుంది. కావలసిన పదార్థాలు : ? 2 టేబుల్ స్పూన్ల పుచ్చకాయ రసం ? 2 టేబుల్ స్పూన్ల తేనె ఉపయోగించు విధానం : ? పుచ్చకాయ రసం మరియు తేనెను ఒక గిన్నెలోకి తీసుకుని, ఒక స్థిరమైన మిశ్రమం వచ్చేలా కలుపుకోవాలి. ? దీనిని మీ ముఖం మరియు మెడపై నలుదిక్కులా విస్తరించునట్లు అప్లై చేయండి ? ? ? మరియు సుమారు 20 నిమిషాలపాటు దానిని అలాగే విడిచిపెట్టండి. ? తర్వాత దీనిని చల్లటి నీటితో శుభ్రంచేయండి మరియు మీ ముఖాన్ని పొడి తువాలుతో శుభ్రంగా తుడవండి. ? ఉత్తమ ఫలితాల కోసం కనీసం వారానికొకసారి అనుసరించండి. 2. పుచ్చకాయ - యోగర్ట్ : 2. పుచ్చకాయ - యోగర్ట్ : పెరుగు మీ చర్మం నుండి అదనపు నూనెను తొలగించడానికి సహాయపడుతుంది. అలాగే హానికరమైన అతినీల లోహిత సూర్య కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది మరియు టానింగ్ తగ్గిస్తుంది. కావలసిన పదార్థాలు : ? 2 టేబుల్ స్పూన్ల పుచ్చకాయ గుజ్జు ? 2 టేబుల్ స్పూన్ల యోగర్ట్ లేదా పెరుగు. ఉపయోగించు విధానం : ? పుచ్చకాయ గుజ్జు మరియు పెరుగు లేదా యోగర్ట్ ను ఒక గిన్నెలో మిశ్రమంగా కలపండి. ? దీనిని మీ ముఖం మరియు మెడపై అప్లై చేయండి. ? సుమారు 10-15 నిమిషాలపాటు ముఖంపై ఆరనివ్వండి. ? దానిని చల్లటి నీటితో శుభ్రం చేయండి తరువాత, పొడి తువాలుతో ముఖంపై నీటిని తొలగించండి. ? ఉత్తమ ఫలితాల కొరకు వారానికి రెండు సార్లు దీనిని పునరావృతం చేయండి. 3. పుచ్చకాయ - మిల్క్ : 3. పుచ్చకాయ - మిల్క్ : పాలలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది మీ చర్మం యొక్క స్థితిస్థాపక శక్తిని మెరుగుపరుస్తుంది. అంతేగాక, పాలు మీ చర్మ నిగారింపును మెరుగుపరచడానికి కూడా సహాయపడుతాయి. కావలసిన పదార్థాలు : ? 2 టేబుల్ స్పూన్ల పుచ్చకాయ రసం ? 2 టేబుల్ స్పూన్ల పాలు ? 1 విటమిన్ ఇ టాబ్లెట్ ఉపయోగించు విధానం : ? ఒక గిన్నెలోకి కొంత పుచ్చకాయ రసాన్ని తీసుకోండి. తరువాత, దానికి కొన్ని పాలను జోడించండి. ? విటమిన్ ఇ టాబ్లెట్ కట్ చేసి, ఆ మిశ్రమానికి జోడించండి. అన్ని పదార్థాలను మిశ్రమంగా కలపండి. ? దీనిని మీ ముఖం మరియు మెడపై అప్లై చేయండి. ? సుమారు 20 నిమిషాలపాటు దానిని విడిచిపెట్టండి. ? దానిని చల్లని నీటితో శుభ్రం చేయండి మరియు పొడి తువాలుతో ముఖం మీది నీటిని తొలగించండి. ? ఆశించిన ఫలితాల కొరకు వారంలో రెండు సార్లు దీనిని పునరావృతం చేయండి. 4. పుచ్చకాయ - దోసకాయం : కోటక్ మహీంద్రబ్యాంక్లో జీరోబ్యాలెన్స్ ఖాత తెరవండిడక్యాష్బ్యాక్ పొందండి పడుకునే ముందు ఇది తినండిడజిమ్కు వెళ్లకుండా 3వారాల్లో 25కిలోలు తగ్గుతార క్రెడిట్స్కోర్ తెలుసుకోవడం ఇప్పుడుఫ్రీ,మీదితెలుసుకోవడానికి క్లిక్ చేయండి 4. పుచ్చకాయ - దోసకాయ : ప్రముఖ యాస్ట్రింజెంట్ అయిన కీరా దోసకాయ మొటిమల మచ్చలు తేలికపడటానికి సహాయపడతాయి. అలాగే చర్మం నుండి మృత చర్మ కణాలను మరియు మలినాలను తొలగిస్తుంది. కావలసిన పదార్థాలు : ? 1 టేబుల్ స్పూన్ పుచ్చకాయ రసం ? 1 టేబుల్ స్పూన్ దోసకాయ గుజ్జు ఉపయోగించు విధానం : ? ఒక గిన్నెలో కొంత పుచ్చకాయ రసాన్ని మరియు దోసకాయ గుజ్జును తీసుకుని మిశ్రమంగా చేయాలి. మీరు ఒక స్థిరమైన పేస్ట్ పొందేవరకు రెండు పదార్థాలను కలుపుకోవాలి. ? దీనిని మీ ముఖం మరియు మెడపై అప్లై చేయండి. ? సుమారు 10-15 నిమిషాలపాటు ముఖంపై ఆరనివ్వండి.. ? ఆతర్వాత చల్లటి నీటితో శుభ్రం చేయండి మరియు పొడి తువాలుతో ముఖాన్ని తుడవండి. ? ఆశించిన ఫలితాల కొరకు కనీసం వారంలో రెండుమార్లు దీనిని పునరావృతం చేయండి. 5. పుచ్చకాయ - అరటి పండు: 5. పుచ్చకాయ - అరటి పండు: అరటిపండు విటమిన్ ఎ, ః6 మరియు ఇ లతో లోడ్ చేయబడి ఉంటుంది. అరటిపండు చర్మ సంరక్షణకు ఎంతగానో దోహదపడుతుంది. ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్లు కలిగి ఉంటాయి. కావలసిన పదార్థాలు : ? 2 టేబుల్ స్పూన్ల పుచ్చకాయ గుజ్జు ? కలుపుకోవాలి.



# మీరు తెలుసుకోవలసిన ఐలైనర్ చిట్కాలు మరియు ఉపాయాలు.

"పక్షి రెక్కల వలె అందమైన "విన్డ్ ఐలైనర్" కలిగి ఉన్న ఏ మహిళను కూ డా ఎందుకు ఆలస్యమైంది అని అస్సలు అడగవద్దు". ఆ అందం వెనుక ఉన్న కష్టం వారికి మాత్రమే తెలుసు. మేకప్ వేసుకోవడం అనుకున్నంత తేలికైన విషయమైతే కాదు. దీని వెనుక ఎంతో కష్టం ఉంటుంది. చర్మం ఎటువంటి అనర్థాల బారిన పడకుండా, ముఖాన్ని అందంగా కనిపించేలా చేయడం దృష్ట్యా, ఎన్నోప్రణాళికలు, మెళకువలు, విజ్ఞానం అవసరమవుతుంది. ఆ క్రమంలో భాగంగానే, ఈ వ్యాసానికి ఉపక్రమించడం జరిగింది.ఇక ఐలైనర్ విషయానికి వస్తే, పరిపూర్ణంగా ఐలైనర్ దిద్దడమనేది మేకప్లో ఎంతో ముఖ్యమైన అంశంగా ఉంటుంది. ఈ ఐ లైనర్ కళ్ళకు మాత్రమే కాకుండా, మిగిలిన మేకప్ మొత్తానికి అదనపు సొగసును అద్దినట్లుగా ఉంటుంది. క్రమంగా ముఖాన్ని అద్భుతంగా చూపడంలో ఐలైనర్ కీలకపాత్ర పోషిస్తుంది అనడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. ఒక చిన్న మార్పు లేదా, తేడా మిగిలిన మేకప్ మొత్తం మీద సానుకూల లేక ప్రతికూల ప్రభావాన్ని చూపగలదు. కావున మేకప్ విషయంలో ఐలైనర్ దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. కొంత మంది మహిళలకైతే, కేవలం ఒక్క ఐలైనర్ మొత్తం మేకప్ పూర్తి చేసిన రూపాన్ని అందిస్తుంది. ఇక మీరే అర్థం చేసుకోవచ్చు, ఐలైనర్ ప్రాముఖ్యత ఎలాంటిదో.మహిళలు మేకప్ అనుసరించినా, అనుసరించకపోయినా ఐలైనర్ మాత్రం తప్పనిసరిగా వినియోగించడం జరుగుతుంటుంది. అవునా ? కాకపోతే దీనికి సంబంధించిన మెళుకువలు తప్పనిసరిగా తెలిసిఉండాలి. క్రమంగా కొందరు ఐలైనర్ కి దూరంగా కూడా ఉంటుంటారు. అందులోనూ విన్డ్ ఐలైనర్ అప్లై చేయడం కొంచం కష్టతరం. అయితే ఆ కష్టాలకు ఇప్పుడు చెక్ పెట్టబోతున్నాం. ఈరోజు ఈ వ్యాసం ద్వారా, కను రెప్పల మీద ఐలైనర్ అప్లై చేయడంలో పాటించాల్సిన చిట్కాల గురించిన వివరాలను సంపూర్ణంగా తెలుసుకుందాం. కళ్ళకే కాకుండా, మీ ముఖాన్ని ఉన్నతంగా చూపడంలో సహాయం చేసే ఐలైనర్ సంబంధిత చిట్కాలు మరియు ఉపాయాల గురించిన సమగ్ర వివరణను తెలుసుకునే క్రమంలో భాగంగా వ్యాసంలో ముందుకు సాగండి.ఖచ్చితమైన ఐలైనర్ అప్లై చేయడానికి సూచించదగిన చిట్కాలు :1. మీ ఐలైనర్ ఎంచుకోవడం :ఇప్పుడు మార్కెట్లో వివిధ రకాల ఐలైనర్లు అందుబాటులో ఉన్నాయి. అవి వరుసగా పెన్సిల్ ఐలైనర్, లిక్విడ్ ఐలైనర్ మరియు జెల్ ఐలైనర్. సాధారణంగా పెన్సిల్ ఐలైనర్లు వినియోగించడం తేలికగా ఉంటుంది, కానీ లిక్విడ్ ఐలైనర్ వినియోగించడం కష్టతరంగా ఉంటుంది. ఒకవేళ మీరు ఐలైనర్ వినియోగించడం మొదటిసారైతే, మీరు పెన్సిల్ ఐలైనర్ తో ప్రారంభించడం ఉత్తమం. క్రమంగా, అలవాటైన తరువాత జెల్ మరియు లిక్విడ్ ఐలైనర్లకు మారవచ్చు. తరచుగా మహిళలు పెన్సిల్ ఐలైనర్ల వైపే ఎక్కువగా మొగ్గుచూపడం కూడా గమనించవచ్చు. దీనికి కారణం, తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాన్ని ఇవ్వడమే. కానీ సమయం ఉన్నప్పుడు పలురకాలు ప్రయత్నించి, మీకు ఉత్తమమైన ఐలైనర్ ఎంపిక చేసుకోవడం మంచిదిగా సూచించబడుతుంది. ఈ పెన్సిల్ ఐలైనర్ అప్లై చేయడం ద్వారా, ఇది మీకు గ్రిప్ అందించడమే కాకుండా, మీ మేకప్ దృష్ట్యా ఆత్మ విశ్వాసాన్ని కూడా పెంపొందిస్తుంది. కావున ఐలైనర్ అప్లై చేసేటప్పుడు పాటించవలసిన మొదటి నియమంగా ఐలైనర్ ఎంపిక ఉంటుంది.2. చేతులు నిలకడగా ఉండేలా జాగ్రత్త పడడం :ఐలైనర్ అప్లై చేస్తున్నప్పుడు మనం చేసే పెద్ద పొరపాటు



# మన దేశంలో అత్యంత సంపన్న క్రికెటర్ ఎవరో తెలుసా?



మన దేశంలో క్రికెట్‌కు, క్రికెటర్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మ్యాచ్ ఫీజులు, వార్షిక కాంట్రాక్టులకు తోడు ఐపీఎల్, ప్రకటనల్లో నటించడం ద్వారా ఆటగాళ్లు భారీ మొత్తంలోనే సంపాదిస్తున్నారు.ముఖ్యంగా స్టార్ ఆటగాళ్లు ఏటా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. చిన్న చిన్న యాడ్స్‌లో నటించినా రూ.కోట్లు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ) నికర ఆస్తి విలువ రూ.1,000 కోట్లు దాటిందని ఇటీవలే వార్తలొచ్చాయి. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ ఆస్తి విలువ సుమారు రూ.1,250 కోట్లు, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆస్తి విలువ రూ.1,040 కోట్లు ఉంటుందని అంచనా.అయితే, భారతదేశంలో అత్యంత సంపన్న క్రికెటర్ల ) విషయానికొస్తే.. సచిన్, ధోనీ, కోహ్లీలను మించి ఓ క్రికెటర్‌కు ఆస్తులున్నాయి. అయితే, ఆ ఆటగాడు స్టార్ క్రికెటర్ కాదు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఇంతకీ ఆ క్రికెటర్ ఎవరంటే.. గుజరాత్‌లోని బరోడాకు చెందిన మాజీ రంజీ క్రికెటర్ సమర్‌జిత్ రంజిత్‌సిన్హ్ గైక్వాడ్ . ఈయన ఆస్తి విలువ సుమారు రూ.20,000 కోట్లకు పైమాటే. రంజిత్‌సిన్హ్ గైక్వాడ్‌కు ఇంత ఆస్తి ఉండటానికి కారణం అతని కుటుంబ నేపథ్యమే. అతను రాజవంశానికి చెందినవాడు. వడోదర మహారాజు రంజిత్‌సిన్హ్ ప్రతాప్ గైక్వాడ్, శుభన్‌గిని రాజేల ఏకైక కుమారుడే సమర్‌జిత్ రంజిత్‌సిన్హ్ గైక్వాడ్. ఏప్రిల్ 25, 1967న జన్మించిన సమర్‌జిత్.. దేహ్రాదూన్‌లోని ది డూన్ స్కూల్‌లో విద్యనభ్యసించారు.2012 మేలో తన తండ్రి మరణించిన తర్వాత సమర్‌జిత్‌కు మహారాజుగా పట్టాభిషేకం జరిగింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ నివాసమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్, మోతి బాగ్ స్టేడియం, మహారాజా ఫతే సింగ్ మ్యూజియం యజమాని ఇతనే. లక్ష్మీ విలాస్ ప్యాలెస్ సమీపంలోని 600 ఎకరాలకు పైగా రియల్ ఎస్టేట్ భూములు కూడా ఈయనే పేరిటే ఉన్నాయి. గుజరాత్, బెనారస్‌లలో 17దేవాలయాలను, ట్రస్టులను కూడా నిర్వహిస్తున్నారు. 2002లో వంకనేర్ రాష్ట్ర రాజకుటుంబానికి చెందిన రాధికారాజేని సమర్‌జిత్ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. 2014 నవంబర్‌లో భారతీయ జనతా పార్టీ (ఃఏఖ)లో చేరిన ఆయన.. 2017 నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సమర్‌జిత్ క్రికెట్ కెరీర్ విషయానికొస్తే.. బరోడా తరఫున 1987-89 మధ్య రంజీ ట్రోఫీలో ఆరు మ్యాచ్‌లు ఆడి 119 పరుగులు చేశారు. అత్యధిక స్కోరు 65. మూడు క్యాచ్‌లు అందుకున్నారు.

# 'ఫియర్‌లెస్' కెప్టెన్.. హ్యాపీ బర్త్‌డే గంగూలీ భాయ్!



భారత క్రికెట్ గమనాన్ని మార్చిన ఘనత సౌరభ్ గంగూలీదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అప్పటి వరకు టీమ్ఇండియా ఆటతీరు కాస్త నెమ్మదిగా ఉండేది. ఇక గంగూలీ సారథిగా వచ్చిన తర్వాత దూకుడు మంత్రంతో దూసుకెళ్లింది.ప్రత్యర్థులు సై అంటే.. తాను కూడా సై సై అంటూ జట్టును ముందుండి నడిపించాడు. టాలెంటెడ్ యువకులను ప్రోత్సహించడంలోనూ వెనుకడుగు వేసేవాడు కాదు. అలాంటి గంగూలీ ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత బీసీసీఐ అధ్యక్షుడిగానూ సేవలందించాడు. ప్రస్తుతం క్రికెట్ విశ్లేషకుడిగా మారిన సౌరభ్ గంగూలీ 51వ బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా అతడి క్రికెట్ ప్రయాణంపై ఓ కన్నేద్దాం..వాస్తవానికి గంగూలీ క్రికెట్ ఆడటం అతని తల్లిదండ్రులకు ఇష్టంలేదు. అయితే, అన్నయ్య స్నేహాశీష్ గంగూలీ అప్పటికే మంచి పేరున్న బెంగాల్ క్రికెటర్. అతడి ప్రోత్సాహంతోనే గంగూలీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. 1990-91 రంజీ సీజన్లో పరుగుల వరద పారించాడు. ఫలితంగా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికయ్యాడు. ఆడిన ఏకైక మ్యాచ్‌లో కేవలం మూడు పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత జట్టులో స్థానం కోల్పోయాడు. తిరిగి దేశవాళీ క్రికెట్‌లో ఆడి రాణించాడు. 1995-96 దులీప్ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 171 పరుగులు చేయడంతో మరోసారి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చింది. ఇంగ్లాండ్‌తో జరిగిన లార్డ్స్ టెస్టులో రాహుల్ ద్రవిడ్‌తో కలిసి గంగూలీ అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 131 పరుగులు సాధించి.. లార్డ్స్‌లో అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ట్రెంట్ బ్రిడ్జ్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో కూడా శతకం బాదాడు. సచిన్‌తో కలిసి 255 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో నాటి నుంచి జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకొన్నాడు.సచిన్ తరవాత వన్డే కెప్టెన్సీ బాధ్యతలను దాదా స్వీకరించాడు. తొలి సిరీస్‌లోనే బలమైన దక్షిణాఫ్రికాను 3-2 తేడాతో టీమ్ఇండియా ఓడించింది. ఆ తరవాత నాట్‌వెస్ట్ సిరీస్ విజయం గంగూలీ కెరీర్‌లోనే గొప్ప ఘనత. శ్రీలంక, ఇంగ్లాండ్, టీమ్ఇండియా తలపడిన ఈ ముక్కోణపు సిరీస్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. లార్డ్స్‌లో ఇండియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 325 పరుగులు చేసింది. ఈ లక్ష్య ఛేదనకు ఓపెనర్‌గా వచ్చిన గంగూలీ 43 బంతుల్లోనే 60 పరుగులు చేశాడు. సెహ్వాగ్‌తో కలిసి తొలి వికెట్‌కు 106 పరుగులు జోడించి ఔటయ్యాడు. ఆ తర్వాత టీమ్ఇండియా మిడిలార్డర్ వైఫల్యంతో 146 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. అయితే కైఫ్ (87×), యువరాజ్ (69) ఆదుకున్నారు. యువీ జట్టు స్కోరు 267 పరుగుల వద్ద ఔట్ అయ్యాక కైఫ్ లోయర్‌ఆర్డర్‌తో కలిసి పోరాటం చేశాడు. దీంతో భారత్ మరో 3 బంతులు మిగిలి ఉండగానే 2 వికెట్ల తేడాతో చిరస్మరణీయ విజయం అందుకున్నాక డ్రెస్సింగ్ రూమ్ బయట నుంచి దాదా చొక్కవిప్పి గాల్లో తిప్పిన దృశ్యం అభిమానులు ఎప్పటికీ మరిచిపోలేరు.2003 వన్డే ప్రపంచకప్‌లో టీమ్ఇండియా దాదా నాయకత్వంలో అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగింది. అయితే, అనూహ్య ప్రదర్శనతో మేటి జట్లను ఓడించి ఫైనల్స్‌కు చేరింది. అయితే, అక్కడ ఆస్ట్రేలియా దూకుడు ముందు నిలవలేకపోయింది. ఈ ఓటమి ప్రతి అభిమానిని కలచివేసింది. ఈ మ్యాచ్ తర్వాత అభిమానులు టీవీలు బద్దలు కొట్టిన ఘటనలు చోటు చేసుకొన్నాయి. అయితే, గంగూలీ మాత్రం తన జట్టును ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆటగాళ్లలో ఉత్సాహం నింపాడు. 2002లో దాదా టెస్టు సారథ్య బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆస్ట్రేలియా, వెస్టిండీస్, ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లో గొప్ప విజయాలను టీమ్ ఇండియా సాధించింది. అప్పట్లో అత్యధిక టెస్టు విజయాలు (21) సాధించిన భారత కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు.2005లో టీమ్ఇండియా ప్రధాన కోచ్‌గా గ్రేగ్ ఛాపెల్‌ను తీసుకురావడంలో గంగూలీనే కీలక పాత్ర పోషించాడు. విదేశీ కోచ్ అయితే బాగుంటుందని బీసీసీఐకి నచ్చజెప్పి మరీ తీసుకొచ్చాడు. గంగూలీ బ్యాటింగ్‌లో పలు మ్యాచ్‌ల్లో విఫలమవడంతో జట్టును నడిపించే స్థితిలో అతడు లేడని ఛాపెల్ బీసీసీఐకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో గంగూలీ కొద్ది నెలలు జట్టుకు దూరమయ్యాడు. 2006 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చి తనదైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. ఫలితంగా 2007 వన్డే ప్రపంచకప్‌నకు ఎంపికయ్యాడు. కానీ, టీమ్ఇండియా బంగ్లాదేశ్ చేతిలో ఓటమిపాలై గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఆపై పలువురు సీనియర్ ఆటగాళ్లకు ఛాపెల్‌తో పొసగకపోవడంతో కోచ్ బాధ్యతల నుంచి అతను తప్పుకొన్నాడు.ఛాపెల్ వివాదంతో టీమ్ఇండియా మళ్లీ గడ్డుకాలం ఎదుర్కొంటుందని క్రికెట్ విశ్లేషకులు భావించారు. కానీ, అదే ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో ధోనీ వంటి కొత్త లీడర్ యువ భారత జట్టును విజయపథంలో నడిపాడు. గంగూలీ వారసుడిగా పేరు తెచ్చుకొన్నాడు. ఈ నేపథ్యంలోనే 2008 అక్టోబరులో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌తో దాదా ఆటకు గుడ్‌బై చెప్పాడు. టీమ్ఇండియా తరఫున 311 వన్డేలు, 113 టెస్టులు ఆడి 18వేలకు పైగా పరుగులు సాధించాడు. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం.. 2015 నుంచి నాలుగేళ్లపాటు బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) అధ్యక్షుడిగా పనిచేశాడు. 2019 అక్టోబర్‌లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత నుంచి దేశీయ క్రికెట్‌లో పెనుమార్పులు చోటు చేసుకొన్నాయి. గతేడాది బీసీసీఐ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతల నుంచి వైదొలిగాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో దిల్లీ మెంటార్‌గా పనిచేస్తున్నాడు. మరోవైపు క్రికెట్ విశ్లేషకుడిగానూ వ్యవహరిస్తున్నాడు.అది 2000వ సంవత్సరం... ఒకవైపు భారత క్రికెట్‌లో ఫిక్సింగ్ కలకలం.. మరోవైపు కెప్టెన్సీకి సచిన్ రాజీనామా. దీంతో గందరగోళ పరిస్థితుల్లో టీమ్ఇండియా ఉంది. చర్చ మొత్తం భారత జట్టును నడిపించే నాయకుడు ఎవరనేది. నాటి వైస్ కెప్టెన్ అజయ్ జడేజాతో పాటు అనిల్ కుంబ్లే కూడా రేసులో ఉన్నారు. అయితే, వీరిని కాదని అశోక్ మల్హోత్రా ఆధ్వర్యంలోని సెలెక్టర్ల బృందం సంచలన నిర్ణయం తీసుకొంది. అదే భారత క్రికెట్‌లో సౌరవ్ గంగూలీ కెప్టెన్సీకి నాంది.

## భారత్ వద్ద వన్డే ప్రపంచకప్‌ను అందించే ఆటగాళ్లున్నారు: మహ్మద్ కైఫ్

వన్డే ప్రపంచకప్ ను అందించే ఆటగాళ్లు భారత్ వద్ద ఉన్నారని టీమ్ఇండియా మాజీ వికెట్ కీపర్ మహ్మద్ కైఫ్ అన్నాడు.ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ మధ్య భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మెగా టోర్నీలో టీమ్ఇండియా విజేతగా నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉ



న్నాయని, స్వదేశంలో ఆడటం కూడా కలిసొస్తుందని చెప్పాడు. అక్టోబర్ 5న ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రపంచకప్ మహాసమరానికి తెరలేవనుంది. ఆస్ట్రేలియాతో (అక్టోబర్ 8) భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది."ఈ ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలిచే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. స్వదేశంలో ఆడటం మనకు కలిసొస్తుంది. ఇతర జట్లతో పోలిస్తే ఇక్కడి పరిస్థితులు మనకే బాగా తెలుసు. స్పిన్నర్లు ప్రధాన పాత్ర పోషించే అవకాశముంది. ట్రోఫీని అందించే ఆటగాళ్లు భారత్ వద్ద ఉన్నారు. సీనియర్ ఆటగాళ్లు ఫిట్‌నెస్ పరంగా, ఫామ్‌లో ఉండేలా చూసుకోవడం ముఖ్యం. నాకైతే బౌలింగ్ విభాగం ఫర్వాలేదనిపిస్తోంది. బ్యాటింగ్ విభాగం రాణిస్తే టీమ్ఇండియాను ఓడించడం ఏ జట్టుకైనా కష్టమే. సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ నిలకడను ప్రదర్శించి మ్యాచ్‌లను గెలిపించాలి.వెన్ను నొప్పి కారణంగా కొన్ని నెలలుగా ఆటకు దూరంగా ఉన్న జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్‌తో మళ్లీ జట్టులోకి వచ్చే అవకాశముంది. ఇది టీమ్ఇండియాకు శుభవార్త. భారత్‌కు బుమ్రా అవసరం. అతడు జట్టులో చేరుతాడని, ఆ తర్వాత స్వదేశంలో భారత్‌ను ఓడించడం చాలా కష్టమని భావిస్తున్నా. సిరాజ్, షమీ ఇటీవల బాగా బౌలింగ్ చేస్తున్నారు. బుమ్రా కూడా జట్టులోకి వస్తే బౌలింగ్ దళం పటిష్టంగా మారుతుంది" అని మహ్మద్ కైఫ్ వివరించాడు.

# చీఫ్ సెలక్టర్‌గా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిందే: చోప్రా




బీసీసీఐచీఫ్ సెలెక్టర్‌గా ఎంపికైన టీమ్ఇండియా మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్ తన బాధ్యతలను మొదలుపెట్టేశాడు. విండీస్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టును అతడి నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది.ఈసారి కూడా సీనియర్లను కాదని యువకులతో కూడిన జట్టునే విండీస్ సిరీస్‌కు ఎంపిక చేయడం విశేషం. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండానే విండీస్‌తో పొట్టి ఫార్మాట్‌లో తలపడనుంది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నిర్ణయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు."అజిత్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ కఠిన నిర్ణయాలనే తీసుకోవాలి. ఇలా చెప్పడానికి కారణముంది. ఈ ఏడాది తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉంటాడా..? లేదా...? అనేది తెలియదు. రోహిత్, విరాట్, కేఎల్ రాహుల్ టీ20 కూడా ఆడగలరు. అలాంటి వారి విషయంలో గత సెలక్టర్లు కాస్త కఠిన నిర్ణయం తీసుకున్నారు. దానిని మీరు కొనసాగించాల్సి ఉంటుంది. లేకపోతే దశలవారీగా తొలగించడం ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు? ఎందుకంటే ఇది చాలా కఠినమైన సవాల్. ఇదేమీ తప్పు కాదు. విభిన్నమైన మార్గంలో జట్టును తీసుకెళ్లాల్సి ఉంది. అందుకోసం సీనియర్లకు ఎలా సమాచారం ఇస్తారనేది కీలకం. అయితే అజిత్ నుంచి ఇలాంటివి ఆశించడానికి ప్రధాన కారణం. అతడు ముంబయి సెలక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇలాంటి అనుభవమే అక్కడా ఎదురైంది. కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకడుగు వేయడు" అని చోప్రా తెలిపాడు."గత టీ20 ప్రపంచకప్ నుంచి భారత జట్టుకు హార్దిక్ పాండ్యనే సారథిగా వ్యవహరిస్తున్నాడు. వచ్చే ప్రపంచకప్ వరకు ఇలానే కొనసాగాలి. సీనియర్లు రోహిత్, విరాట్ క్రమంగా పొట్టి ఫార్మాట్‌కు దూరంగా ఉంటున్నారు. యువ క్రికెటర్లు యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకు సింగ్, జితేశ్ శర్మ వంటి వారికి ఎక్కువగా అవకాశం ఇవ్వాలి" అని ఆకాశ్ చోప్రా సూచించాడు.

# టీ20ల్లో వీరిద్దరు ఎందుకు ఆడటం లేదు?: గంగూలీ



గతేడాది టీ20 ప్రపంచకప్ తర్వాత నుంచి ఇప్పటి వరకు టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు.విండీస్‌తో టీ20 సిరీస్ కోసం ప్రకటించిన జట్టులోనూ స్థానం కల్పించలేదు. వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ కోసం (౬20 చినీతీశ్రీట అబీజూ 2024) హార్దిక్ పాండ్య నాయకత్వంలో కుర్రాళ్లను తీర్చిదిద్దేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఎందుకు పక్కన పెట్టారనేది బీసీసీఐ లేదా సెలక్టర్లు కూడా క్లారిటీ ఇవ్వలేదు. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. విరాట్, రోహిత్ ఇద్దరూ టీ20 జట్టులోనూ ఉండాలని సూచించాడు."ఎల్లవేళలా మంచి జట్టునే ఎంపిక చేసుకోవాలి. అందులో ఎవరనేది సెలక్టర్లు చూసుకుంటారు. కానీ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను టీ20ల్లోకి ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. వారు ఎందుకు ఆడటం లేదనే విషయం తెలియడం లేదు. ఐపీఎల్‌లో కోహ్లీ మంచి ఫామ్‌తోనే ఆడాడు. అందుకే, ఇద్దరినీ టీ20ల్లోకి తీసుకోవాలి. సీనియర్లు ఉండటం వల్ల జట్టులోని యంగ్ ప్లేయర్లకు మరింత ప్రయోజనం చేకూరుతుంది.విండీస్‌తో సిరీస్‌కు రింకు సింగ్, రుతురాజ్ గైక్వాడ్, జితేశ్ శర్మను ఎంపిక చేయలేదు. వారికి అవకాశం రాకపోయినా యశస్వి, తిలక్ వర్మ వంటి యువకులకే ఛాన్స్ వచ్చింది. కాబట్టి అవకాశం అనేది తప్పకుండా వస్తుంది. అప్పటి వరకు ఆడుతూనే ఉండాలి. నేర్చుకుంటూ ముందుకు సాగాలి. నిలకడైన ప్రదర్శన ఇస్తూ ఉంటే జట్టులోకి రావడం ఖాయం. ఎప్పుడైనా 15 మందినే తీసుకోవాల్సి ఉంటుంది. అందులోనూ 11 మందే ఆడతారు. కొంతమందిని పక్కన పెట్టాలి. అయితే, తప్పకుండా అందరికీ అవకాశాలు వస్తాయనే నమ్మకం నాకుంది" అని గంగూలీ తెలిపాడు.

## ట్విటర్‌లో ధోనీకిదే నా చివరి విషెస్.. గమనిక అంటూ అశ్విన్ ట్విస్ట్!

భారత క్రికెటర్లలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రవిచంద్రన్ అశ్విన్ మరోసారి నెట్టింట వైరల్‌గా మారాడు. శుక్రవారం కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోనీ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా విషెస్ చెప్పాడు.అయితే, ట్విటర్ వేదికగా ధోనీకి చివరిసారిగా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతున్నట్లు ట్వీట్ చేశాడు. వచ్చేసారి నేరుగా లేదా ఫోన్ కాల్ చేసైనా అతడికి చెబుతానని గమనికగా పెట్టాడు. ఈ డిస్‌క్లెయిమర్ గాసిప్ రాయుళ్లకు, కథలు చెప్పేవారి కోసమంటూ పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది." గొప్ప వ్యక్తికి శుభాకాంక్షలు చెప్పకుండా జులై 7వ తేదీని ముగిస్తే విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలుసు. హ్యాపీ బర్త్‌డే మహీ భాయ్. గమనిక: ట్విటర్ వేదికగా ఇదే నా చివరి బర్త్‌డే విషెస్. ఈసారి మాత్రం తప్పకుండా నేరుగా లేదా కాల్ చేసి శుభాకాంక్షలు చెబుతా.ఈ గమనిక మాత్రం గాసిప్‌లను వ్యాప్తి చేసేవారికి, స్టోరీలను వండి వార్చే వారి కోసం.." అని అశ్విన్ ట్వీట్ చేశాడు. అశ్విన్ కూడా 'థ్రెడ్స్' ఖాతాను తెరుస్తాడని, అందుకే ట్విటర్‌ను పక్కన పెడతాడని రూమర్స్ పుట్టుకొచ్చాయి. నెటిజన్లు కూడా తమ కామెంట్లతో హల్‌చల్ చేశారు.




# నయన్ భర్తతో జాన్వీ..?



అందాల తార అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది జాన్వీ కపూర్. స్టార్ కిడ్ గా తన ప్రయాణం మొదలుపెట్టినా ఆ తర్వాత తన అందం నటన ప్రతిభతో స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. మొన్నటి వరకు బాలీవుడ్ లో వరస అవకాశాలు చేజిక్కంచుకొని దూసుకుపోతున్న ఈ బ్యూటీ ఇప్పుడు టాలీవుడ్ లోకి కూడా అడుగుపెడుతోంది.తెలుగులో జాన్వీ తెరగేట్రం చేస్తోంది. ఇప్పటికే ఓ సినిమా చేస్తోంది. ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే ఆమెకు ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. ఈ లోగా జాన్వీకి సంబంధించిన ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది.ఆ వార్త ప్రకారం జాన్వీ తమిళంలోనూ అరంగేట్రం చేస్తోందట. లవ్ టుడే సినిమాతో సూపర్ హిట్ కొట్టిన హీరో ప్రదీప్ రంగనాథన్ సరసన జాన్వీ నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీకి విఘ్నేష్ శివన్ (నయనతార భర్త)దర్శకత్వం వహిస్తున్నారట.ఆయనే స్వయంగా వెళ్లి ఈ మూవీ కోసం జాన్వీతో మాట్లాడట. దీంతో జాన్వీ వెంటనే ఒకే చెప్పినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటి వరకు అయితే అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు.ఇక ఈ మూవీకి ప్రముఖ తమిళ నటుడు కమల్ హాసన్ తన రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్నారు. అయితే కొంతకాలం కిందట కూడా జాన్వీ తమిళంలో నటిస్తుందని వార్తలు వచ్చాయి. కానీ వాటిని ఆమె తండ్రి బోనీ కపూర్ ఖండించారు. మరి ఈ ఈ వార్తలు అయినా నిజమో కాదో తెలియాలంటే అధికారిక ప్రకటన రావాల్సిందే.ఇదిలా ఉండగా ప్రస్తుతం జాన్వీ తెలుగులో ఎన్టీఆర్ సరసన దేవర సినిమాలో నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైంది. ఈ సినిమాకి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇటీవల జాన్వీ పుట్టిన రోజు సందర్భంగా ఓ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఆ పోస్టర్ లో జాన్వీ చాలా కొత్తగా కనిపించింది. లంగా ఓణీలో చాలా అందంగా కనిపించింది.



# ప్రభాస్ కు అండగా హాలీవుడ్ పెద్దోళ్ళు



ప్రభాస్ 'ప్రాజెక్ట్ కె' సినిమాను వెనక నుంచి నడిపిస్తున్నది దానికి మద్దతుగా నిలుస్తున్నది ఓ హాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ అని తెలిసింది. వివరాల్లోకి వెళితే.. 'బాహుబలి' తర్వాత వచ్చిన 'సాహో' 'రాధేశ్యామ్' 'ఆదిపురుష్' వంటి మూడు సినిమాలు.. ప్రభాస్ అభిమానులకు నిరాశ మిగిల్చాయి. వసూళ్ల పరంగా రికార్డులు సృష్టించినప్పటికీ.. ప్రభాస్ రేంజ్ కు తగ్గట్టు భారీ హిట్ టాక్ ను అందుకోలేదు.ఆడియెన్స్ కథ పరంగా మెప్పించలేకపోయాయి. అయినా ప్రభాస్ రేంజ్ ఏమాత్రం తగ్గలేదు. ఆయనతో కలిసి పనిచేసేందుకు దేశవ్యాప్తంగా ఉన్న దర్శక నిర్మాతలు ఇంకా క్యూ కడుతూనే ఉన్నారు. భారీ పెట్టుబడులు పెట్టి బడా చిత్రాలు నిర్మించేందుకు సిద్ధంగానే ఉన్నారు. అలాగే ప్రేక్షకులు కూడా చూసేందుకు సిద్ధంగానే ఉన్నారు.అయితే ఇప్పుడు ప్రభాస్ తో పాటు ఆయన అభిమానులంతా.. 'సలార్' 'ప్రాజెక్ట్ కె' పైనే భారీ ఆశలు అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాలకు.. బ్లాక్ బస్టర్ హిట్ 'కేజీయఫ్' సిరీస్ అందించిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్ మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు.తాజాగా సలార్ కు సంబంధించి భారీ యాక్షన్ ఎంటర్టైనర్ టీజర్ ను విడుదల అయి అభిమానుల్లో ఫుల్ జోష్ పెరగగా.. అలాగే ప్రాజెక్ట కె నుంచి మరో బిగ్ సర్ ప్రైజ్ అందింది. అదే టైటిల్ గ్లింప్స్. దీన్ని అంతర్జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకమైన కామిక్ కాన్ వేడుకలో జులై 20న గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు.అంత పెద్ద అంతర్జాతీయ వేదికపై టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేయడం మాములు విషయం కాదు. అయితే ఈ కామిక్ కాన్ వేదికపై గ్లింప్స్ ను రిలీజ్ చేయడానికి ఈ సినిమాను గ్లోబల్ వైడ్ లో ప్రపంచానికి తెలియజేసేలా.. మద్దతు అందిస్తున్నది ఓ ప్రొడక్షన్ హౌస్ అని తెలిసింది. అది హాలీవుడ్ లో ప్రముఖ నిర్మాణ సంస్థ అని సమాచారం అందింది.ఆ నిర్మాణ సంస్థే 'ప్రాజెక్ట్ కె'ను అక్కడి ఆడియెన్స్ ముందుకు తీసుకురానుందట. అలాగే ఈ ప్రతిష్టాత్మక కామిక్ కాన్ వేడుకలో టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి అక్కడ ప్రదర్శించేలా ప్లాన్ చేసిందట. అలా సినిమాకు అక్కడ చోటు దక్కేలా చేసిందని అంటున్నారు. అయితే ఇంతకీ ఆ ప్రొడక్షన్ హౌస్ ఏంటనేది తెలియలేదు.

# తమన్నా స్కిన్ షో కి ఆధరణ కరువు




మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయ్యింది. ఇప్పటి వరకు కూడా బిజీగానే ఉంటుంది. గత కొన్నాళ్లుగా స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాన్ని ఈ అమ్మడు దక్కించుకోవడంలో విఫలం అవుతుంది. అయితే అదృష్టం కొద్ది ఈ అమ్మడికి సీనియర్ హీరోలకు జోడీగా లేదంటే ఐటెం సాంగ్స్ చేసే అవకాశాలు దక్కించుకుంటూ వస్తుంది.తెలుగు లో మెగాస్టార్ చిరంజీవి సినిమా భోళా శంకర్ లో నటించిన ముద్దుగుమ్మ తమిళనాట సూపర్ స్టార్ రజినీకాంత్ కు జోడీగా జైలర్ సినిమాలో నటించే నటించిన విషయం తెల్సిందే. ఆగస్టు లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న జైలర్ సినిమా నుంచి తాజాగా కావాలా.. అనే పాటను విడుదల చేయడం జరిగింది.జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ లిరికల్ వీడియోలో తమన్నా అందాల ఆరబోత స్టిల్స్ అంతే కాకుండా డాన్స్ బిట్స్ ను కూడా చూడవచ్చు. కర్లీ హెయిర్ తో తమన్నా ఆకట్టుకోలేక పోయింది. అందాల ఆరబోత విషయంలో ఈ అమ్మడు ఎప్పటిలాగే హద్దు పద్దు లేకుండా దూసుకు పోతుంది. అయినా కూడా ఈ పాటకు పెద్దగా ఆధరణ కనిపించడం లేదు.రజినీకాంత్ మరియు తమన్నా జోడీని కూడా జనాలు ఆదరించడం లేదు అంటూ మీడియా సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. కొందరు హీరోయిన్స్ అందాల ఆరబోత చేస్తే అబ్బ అన్నట్లుగా ఉంటుంది. కానీ మిల్కీ బ్యూటీ తమన్నా ఈ పాటలో చేసిన స్కిన్ షో అందంగా కాకుండా ఎబ్బెట్టుగా ఉంది అనిపిస్తుందని కొందరు మాట్లాడుకుంటున్నారు.జైలర్ సినిమాలోని కావాలా... పాటకు అనిరుధ్ సంగీతాన్ని అందించాడు. ఆయన సంగీతం మరోసారి తెలుగు ప్రేక్షకులను నిరాశ పరిచింది. ఈ సినిమా కు నెల్సన్ దిలీప్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెల్సిందే.

# కమల్ బ్యానర్లో జాన్వీకపూర్..ఏ హీరో సరసన?





విక్రమ్ సక్సెస్ తర్వాత విశ్వనటుడు కమల్ హాసన్ మళ్లీ స్పీడప్ అయిన సంగతి తెలిసిందే. కొత్త ప్రాజెక్ట్ ల ప్రకటనలతో అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. తాను నటిస్తున్న సినిమాలతో పాటు సొంత నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ పై నిర్మించబోయే సినిమా వివరాలు రివీల్ చేస్తున్నారు. ప్రస్తుతం 'ఇండియన్ 2' కంప్లీట్ చేసే పనిలో ఉన్నారు. సంచలన డైరెక్టర్ శంకర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ ఏడాదిలో ఆ సినిమా రిలీజ్ చేయబోతున్నారు. దాని తర్వాత మణిరత్నంతో కమల్ ఓ సినిమా ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఐఊ 234' గా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ ప్రాజెక్టుతో పాటు 'విక్రమ్ 2' కూడా చేయాల్సి ఉంది. కాకపోతే ఆ సినిమాకు కాస్త సమయం పడుతుంది.ఈ గ్యాప్ లో మరో సినిమాకి కమిట్ అయ్యారు కమల్ హాసన్. కోలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ హెచ్. వినోద్ దర్శకత్వంలో కమల్ హాసన్ ఓ సినిమా చేస్తున్నారు. రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై స్వయంగా కమల్ హాసన్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. 'ఐఊ 233' అనే వర్కింగ్ టైటిల్ తో సినిమా సెట్స్ కి వెళ్లనుంది. అలాగే ఇదే బ్యానర్ లో విఘ్నేష్ శివన్ దర్శకత్వం లో 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ ప్రధాన పాత్రలో ఓ సినిమా కి ఒప్పందం జరిగింది.ఇలా వరుస సినిమాలతో కమల్ నటుడిగా..నిర్మాతగా బిజీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో రాజ్ కమల్ ఫిల్మ్స్ లో బాలీవుడ్ యంగ్ బ్యూటీ...శ్రీదేవి..బోనీకపూర్ ల కుమార్తె జాన్వీకపూర్ కూడా ఓ సినిమాకి సంతకం చేసినట్లు వార్తలొస్తున్నాయి.దీంతో విశ్వనటుడి బ్యానర్లో జాన్వీ ఎంట్రీ షూరూ అవుతుంది. అయితే జాన్వీ ఏ హీరో సరసన నటిస్తుంది? అన్నది సస్పెన్స్. ఈ నేపథ్యంలో కమల్ కోసమే జాన్వీని దించుతున్నారా? లేక మరో హీరో కోసం జాన్వీ డేట్లు లాక్ చేస్తున్నారా? అన్నది మరో డౌట్.



## పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలి సిపిఎం డిమాండ్



: జోగులాంబ గద్వాల జిల్లా. ఉండవల్లి జులై 8 విభారే న్యూస్.మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని సిపిఐ(యం )పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఉండవల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆఫీసులో సిపిఎం నాయకుడు మాషపోగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శాఖ సమావేశం నిర్వహించడం అయినదిఈ సందర్భంగా జిల్లా నాయకులు “”సింగరాజు మద్దిలేటి”””” “”””మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారిన పేదల బ్రతుకులు మాత్రం మారడం లేదని గత తొమ్మిది సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబాలతో ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి “”””డబుల్ బెడ్ రూమ్ “”””అన్న నినాదం నిల్పుకోలేకపోయిందని దీనివల్ల ఒకే ఇంట్లో రెండు’ మూడు కుటుంబాలు కాపురాలు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు .సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇల్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని బస్ యాత్ర లో డిమాండ్ చేయడంతో ప్రభుత్వం స్పందించిన విషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే అర్హులను గుర్తించి ఇల్లు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు “”””ఉఐ ఈదన్న “”””మాట్లాడుతూ మండలంలోని సిపిఐ( ఎం )పార్టీ శాఖ నూతన సభ్యులను తీసుకోవడం అయినదని శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించే కార్యక్రమం త్వరలోనే తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గడ్డం వెంకట్ రాముడు, సుంకన్న ,ః శ్రీను, ఉ శ్రీనివాసులు ,ఆంజనేయులు ,శేఖరు, రాముడు, సురేష్, నాగరాజు ,ఆటో నరసింహ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

వెంకట దాసె అసిస్టెంట్ కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి జూలై 08 విభారె న్యూస్ :- నంద్యాల మున్సిపాలిటి పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరుగుతుందని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ తెలిపారు. ఆయన శనివారం నాడు . కౌన్సిలర్లతో పాటు వార్డుల వెంట తిరిగి అర్హులైన వారికి సంక్షేమ పథకాలకు సంబంధించిన కుల ఆదాయ ధృవీకరణ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా ఇస్తామన్నారు. సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. కావున పట్టణ ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని శనివారం నాడు 15 వార్డు. 20 వార్డు. 17 వార్డు 24 వ వార్డు సచివాలయాల యందు తనిఖీలు చేసి జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. .

## పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

అంకిరెడ్డి హెల్త్ ఆఫీసర్



నంద్యాల మా ప్రతినిధి జూలై 08 . విభారె న్యూస్ : స్థానిక పట్టణంలో శనివారం నాడు నంద్యాల మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. ఆరవ వార్డు కౌన్సిలర్ బి పురంధర్ కుమార్ తో కలసి .6 వార్డు లో పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లపై ఎక్కడ ఆలసత్వం ప్రదర్శించ వద్దని సిబ్బంది కి సూచించారు.. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. 6 వార్డు కౌన్సిలర్ పురంధర్ కుమార్ . మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది ఉన్నారు. .

# దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు రాష్ట్రంలో రైతులకు పెద్దపీట :ఎంపీ సంజీవ్ కుమార్





కర్నూల్ ప్రతినిధి జులై 8 విభారే న్యూస్. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ , కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ప్రభుత్వం వచ్చినప్పుడు నుంచి రైతులకు 1.30 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రైతులకు కష్టనష్టాలలో అండగా వుంది అని తండ్రి తగ్గ తనయుడుగా పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారు అని డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా వరుసగా నాలుగవ ఏడాది 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన రాష్ట్రంలోని 10.20లక్షల మంది రైతన్నలకు ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117.21 కోట్ల బీమా పరిహారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో బటన్ నొక్కి బీమా మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. దీనిలో భాగంగానే మన కర్నూలు జిల్లాలోని 2,42,426 మంది రైతులకు రూ.192.51 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలో జమ అవుతుంది అని తెలిపారు.





వైయస్ రాజశేఖర్ రెడ్డి కర్నూల్ ప్రతినిధి జులై 8 విభారె న్యూస్..కర్నూలు నగరంలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహాన్ని సుందరంగా తాయారు చేశారు.దీనిని ప్రారంభించిన కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ ,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ,కర్నూలు అబ్జర్వర్ కర్ర హర్షవర్ధన్ రెడ్డి ,కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ,కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొన్నారు.అదేవిధంగా 74వ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించి వైస్సార్సీపీ కార్యకర్తలు అభిమానుల మధ్యలో జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



ఎమ్మిగనూరు టౌన్ జూలై 8 విభారె న్యూస్:-దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.శనివారం స్థానిక మండల కార్యాలయం నుండి పార్టీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా వైయస్సార్ సర్కిల్ కు చేరుకొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసే పూలమాలలు వేశారు.అనంతరం పేద మహిళలకు చీరలు పంచారు.ఈ సందర్భంగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ రంగంలో ఒక ప్రభంజనంగా వెలిగారని విద్య,వైద్య రంగాలలో మార్పులు తెచ్చారన్నారు.తండ్రి బాటలోనే తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారనీ ప్రశంసించారు.అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి రోగులకు పాలు, పండ్లు పంచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘు, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, కోఆప్షన్ మెంబర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా లో 49,637 మంది రైతులకు .46.67 కోట్ల బీమా పరిహారం జమ



జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

నంద్యాల మా ప్రతినిధి జూలై 08 విభారె న్యూస్ :-కర్షకులకు అండగా ఉండాలన్న ప్రధాన ఉద్దేశంతో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా వరుసగా నాలుగవ ఏడాది 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన 49,637 మంది రైతులకు రు.46.67 కోట్ల బీమా పరిహారం జమ చేశామని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు.శనివారం రైతు దినోత్సవ నందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్ లో డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా 49,637 మంది రైతులకు రు.46.67 కోట్ల బీమా పరిహారం జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా వరుసగా నాలుగవ ఏడాది 2022 ఖరీఫ్ పంట నష్టపోయిన 49,637 మంది రైతులకు రు.46.67 కోట్ల బీమా పరిహారం జమ చేశామని తెలిపారు.జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 5238 మంది రైతులకు 10.24 కోట్లు, బనగానపల్లిలో 1548మంది రైతులకు 3.65 కోట్లు, డోన్ లో 21,889 మంది రైతులకు 15.08 కోట్లు, నందికొట్కూర్ లో 14479 మంది రైతులకు 10.37 కోట్లు, నంద్యాలలో 1510మంది రైతులకు1.99 కోట్లు, పాణ్యంలో 3,232 మంది రైతులకు 4.28 కోట్లు, శ్రీశైలంలో 1,741మంది రైతులకు 1.04 కోట్లు వెరసి మొత్తం 49,637 మంది రైతులకు రు .46.67 కోట్ల బీమా పరిహారం జమ చేశామని జిల్లా పరిషత్ చైర్మన్ వివరించారు.జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పెట్టుబడి పెట్టేందుకు బీమా పరిహారం మొత్తం అందజేయడం ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.పంట ఉత్పాదకతకు అవసరమైన పెట్టుబడులు, నాణ్యమైన ఎరువుల కొనుగోలుకు బీమా పరిహార మొత్తం వెసులుబాటు కల్పిస్తుందన్నారు..అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తదితరుల చేతుల మీదుగా రైతులకు వైఎస్సార్ బీమా పరిహార చెక్కును అందచేశారు. అధికారులు, వివిధ రైతు సంఘాల నాయకులు తదితరులు వీక్షించారు. అంతకుముందు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 50 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలి

సిపిఐ. జిల్లా నాయకుల డిమాండ్.




నంద్యాల మా ప్రతినిధి జూలై 08 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా డోన్ నుండి సోమయాజుల పల్లె జాతీయ రహదారి కోసం పనులు ప్రారంభించి రైతులకు నష్ట పరిహారం చెల్లించకుండా రైతులను భయపెట్టి కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడం దుర్మార్గమని భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చిన తర్వాత పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శికే ప్రసాద్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.డోన్ నుండి సోమ యాజుల పల్లె వరకు జాతీయ రహదారికి 56 కిలోమీటర్ల పొడవున ఉన్న దానికి 360 మంది రైతుల నుండి డోను బేతంచెర్ల ఓర్వకల్లు మండలాల రైతుల నుండి135 ఎకరాల భూములను సేకరించి ఆ భూములకు నష్టపరిహారం చెల్లించకుండా 630 కోట్ల రూపాయల టెండర్ వేసి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైతులు కాంట్రాక్ట్ ర్ దగ్గరవెళ్లి నష్ట పరిహారం కావాలని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు . రైతులను భయపెట్టి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని దీనిపై రైతులు సమీకరించి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఈనెల పదో తేదీ జరుగు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. 365 మంది రైతులకు సిపిఐ పార్టీ అండగా ఉండి వారికి ఎకరాకు 50 లక్షల రూపాయలు నష్టపోరాటం వచ్చేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు..

## అంగన్వాడీ సమస్యలపై 10, 11వ తేదీల్లో జరిగే ధర్నాను జయప్రదం చేయండి, - సీఐటీయూ



నంద్యాల మా ప్రతినిధి జూలై 08 విభారె న్యూస్ :- అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అనేక సంవత్సరాలుగా గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లలకు పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ నిత్యం సేవలు చేస్తున్నారు. అంగన్వాడి వర్కర్స్ కు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని 10, 11వ తేదీల్లో సోమ, మంగళవారం రోజుల్లో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 36 గంటల ధర్నా కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ, నాగరాజు తోట, ముద్దులు సహాయ కార్యదర్శి వీ,బాల వెంకట్ ,గురు స్వామి లు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. వైఎస్ఆర్ ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే తెలంగాణ కన్నా ఎక్కువ వేతనాలు ఇస్తామని వాగ్దానం చేశారు. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేటికీ అంగన్వాడి వర్కర్స్ కు ఇచ్చిన వాగ్దానం అమలు చేయలేదు. వేతనాలు పెంచాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళాము. కానీ నేటికీ అంగన్వాడి వర్కర్స్ యొక్క సమస్యలు ఎక్కడికక్కడే పెండింగ్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ జూలై నెల 10, 11 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం దగ్గర 36 గంటల నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగినది. అందులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేస్తున్నాము. కావున మా సమస్యల పరిష్కారం కోసం జరిగే కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,

## ప్రమాదంలో గాయపడిన క్రియాశీల జనసైనికునికి ఆర్థిక చేయూత

ఆళ్ళగడ్డ ప్రతినిధి జులై 8 విభారె న్యూస్:- ఉయ్యాలవాడ మండలం, కొండుపల్లె గ్రామానికి చెందిన క్రియాశీల జనసైనికుడు కుందవరం సతీష్ ప్రమాదంలో ప్రమాదంలో గాయపడిన సతీష్ కి ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసైనికులు 11,000/ రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్క జనసైనికునికి ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ధన్యవాదాలు తెలియజేశారు??. సతీష్ కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి తరపున కూడా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని తెలియజేశారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**